Website: www.subhatelangana.in

RNI-TELTEL/2017/72695

గురువారం
31 అక్టోబర్ 2024

ఎడిటర్:
నాగళ్ళ చంద్రశేఖర్

సంపుటి : 8
సంచిక : 174
పేజీలు : 6
వెల : 3/-

# శుభ తెలంగాణ

ఉన్నది ఉన్నట్లుగా రాసే తెలుగు దినపత్రిక

మేడ్చల్

Circulated at Hyderabad, Rangareddy, Warangal, Karimnagar, Khammam, Nalgonda, Nizambad, Medak, Adilabad, Mahaboobnagar



పాఠకులకు,
ప్రచురణకర్తలకు,
శ్రేయోభిలాషులకు
దీపావళి శుభాకాంక్షలు

**సెలవు**

నేడు దీపావళి పండుగ సందర్భంగా పత్రిక కార్యాలయానికి సెలవు కావున శుక్రవారం సంచిక వెలువడదు పునర్దర్శనం శనివారం.

## తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం

- గాంధీ కుటుంబం మాట ఇస్తే నెరవేర్చి తీరుతుంది
- సీఎం రేవంత్ ఆసక్తికర వ్యాఖ్యలు
- గాంధీ కుటుంబం హామీ శిలాశాసనమేనని వ్యాఖ్య
- గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం నెరవేరుతుంది
- అందరూ కష్టపడితేనే తనకు ఈ బాధ్యత వచ్చిందన్న సీఎం
- కుల గణనపై అవగాహన సమావేశంలో రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు
- పార్టీ అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాం
- పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానం



**శుభ తెలంగాణ హైదరాబాద్**

తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందని సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ గారు కూడా తెలంగాణ ప్రజలకు మాట ఇచ్చారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు వచ్చినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతం అయ్యారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరోసారి గాంధీ కుటుంబంపై పొగడ్తల వర్షం కురిపించారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే హరిహరాదులు అడ్డు వచ్చినా అది నెరవేర్చి తీరుతుందని వ్యాఖ్యానించారు. గాంధీ కుటుంబం హామీ ఇస్తే అది వంద శాతం - మిగతా3లో



## జనవాసాల మధ్య టపాసులు వద్దు

- మంత్రి పొన్నం ప్రభాకర్
- నివాసాల మధ్య టపాసుల దుకాణాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని
- టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.
- చిన్న చిన్న గల్లీల్లో ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంది

**శుభ తెలంగాణ హైదరాబాద్**

జనావాస సముదాయాల మధ్య బాణసంచా విక్రయాలపై మంత్రి పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీధులు, నివాసాల మధ్య టపాసుల దుకాణాలు లేకుండా తగిన చర్యలు చేపట్టాలని పొన్నం ప్రభాకర్ అధికారులకు ఆదేశించారు. దీపావళి ఒక పెద్ద వేడుక అని.. - మిగతా3లో



## ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు చెల్లిస్తోందన్న మంత్రి
- ఇబ్బంది ఉన్నా... మేనిఫెస్టోలో ప్రకటించని హామీలూ అమలు చేస్తున్నామన్న మంత్రి

**శుభ తెలంగాణ హైదరాబాద్**

కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్న మంత్రి రాష్ట్ర ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టినా ప్రతిపక్ష నేతలు విమర్శలు చేస్తూనే ఉన్నారని... అనవసర రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులకు - మిగతా3లో

## మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్

- రెండో స్థానంలో ఏపీ
- తెలంగాణలో ఏదైనా పార్టీలో మద్యం తీసుకోవడం సంప్రాదాయంగా వస్తోంది
- దీంతో ఎవరైనా ఇంట్లో చిన్నపాటి పంక్షన్ అయినా ఫుడ్‌తో పాటు మద్యం తప్పకుండాఉంటుంది.
- దేశంలోనే మద్యం అధికంగా సేవించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకటి.
- ఓ వ్యక్తి మద్యంపై చేస్తున్న ఖర్చులకు సంబంధించిన జాబితాను ఎన్ఐపిఎఫ్‌పి విడుదల



**శుభ తెలంగాణ హైదరాబాద్**

తెలంగాణలో దావత్ ఉందంటే ముక్కతో పాటు చుక్క కూడా ఉండాల్సిందే. దేశంలోనే మద్యం అధికంగా సేవించే రాష్ట్రాల జాబితాలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఒకటి. అందుకే ఎక్సైజ్ రెవెన్యూ ఈ రాష్ట్రాల్లో అధికంగా ఉంటుంది. తాజాగా ఢిల్లీలోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఫైనాన్స్ అండ్ పాలసీ దేశంలో సగటున ఓ వ్యక్తి మద్యం కోసం చేసిన ఖర్చులకు సంబంధించిన జాబితా విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం మద్యం కోసం సగటున ఓ వ్యక్తి చేసిన ఖర్చులో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలవగా.. ఆంధ్రప్రదేశ్ రెండో స్థానంలో నిలిచింది. అత్యంత తక్కువ ఖర్చు చేసిన రాష్ట్రాల్లో వెస్ట్ బెంగాల్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, త్రిపుర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ఉన్నాయి. మద్యపాన నిషేధం అమలు చేస్తున్న రాష్ట్రాలు మినహా మిగతా రాష్ట్రాలకు సంబంధించి 2022-23 సంవత్సరంలో ఓ వ్యక్తి మద్యంపై - మిగతా3లో



## భారత్‌లో కింగ్ చార్లెస్ దంపతుల సీక్రెట్ పర్యటన

- వెల్‌నెస్ కేంద్రంలో థెరపీ చికిత్సలు..!
- బెంగళూరులో నాలుగు రోజులు రహస్యంగా గడిపిన కింగ్ చార్లెస్ దంపతులు
- వెల్నెస్ ట్రీట్‌మెంట్ కోసం ఎస్ఐహెచ్ఎచ్‌సీకు రాక
- ప్రైవేటు పర్యటన కావడంతో హంగూ ఆర్భాటం లేకుండా గడిపిన వైనం
- సింహాసనాన్ని అధిష్టించకముందు తొమ్మిదిసార్లు ఈ కేంద్రాన్ని సందర్శించిన కింగ్ చార్లెస్



## వ్యూహం మార్చిన బీజేపీ

- ఈసారి ఎక్కువ ర్యాలీల్లో ప్రచారం చేసేది మోదీ కాదు
- ప్రచారబరిలోకి మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి అగ్రనేతలు
- 50కి పైగా బహిరంగ సభల్లో బీజేపీ అగ్రనేతలు పాల్గొనేందుకు సన్నాహాలు
- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు

## తుదిదశకు కాళేశ్వరం విచారణ

- నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని వివరాలనూ సేకరించిన విచారణ కమిషన్
- కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం



**శుభ తెలంగాణ కరీంనగర్**

తెలంగాణలో న్యాయవిచారణలు కీలక దశకు చేరుకుటున్నాయి. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లూ కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ చైర్మన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. గతంలోనూ ఆయనను కమిషన్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఆయన ఒక్కటి కూడా దాచుకోకుండా పూర్తి వివరాలు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని ఇప్పటి వరకూ విచారణకు హాజరైన అధికారులు చెబుతూ వచ్చారు. నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని - మిగతా3లో



# ఆగని బాంబు బెదిరింపుల కాల్స్



**హైదరాబాద్ :** విమానాలకు బాంబు బెదిరింపు ఆగడం లేదు. తాజాగా శంషాబాద్ విమానాశ్రయంలో మూడు విమానల్లో బాంబులు ఉన్నట్టు అధికారులకు బెదిరింపు కాల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు మూడు విమానాలను ఆపిన అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇందులో చెనై వెళ్లేందుకు రెండు ఇండిగో విమానాలు సిద్ధంగా ఉంటే... ఒకటి చెన్నై నుంచి వచ్చింది. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో ఎయిం లైన్స్, హోటళ్లు, బ్యాంకులు, ఇతర ప్రాంతాలకు బాంబు బెదిరింపు కాల్స్ చేసిన నిందితుడిని మంగళవారం అరెస్టు చేశారు పోలీసులు. చాలా రోజులుగా విమానయాన సంస్థలు, హోటళ్ళు, బ్యాంకులకు కాల్స్ చేసి బాంబులు పెట్టామంటూ బెదిరించే వాడని తేల్చారు. నిందితుడు 35 ఏళ్ల జగదీష్ అనే రచయితగా గుర్తించారు. వివిధ సంస్థలకు పంపిన వరుస ఇమెయిల్‌లు జగదీష్ నుంచి వచ్చినట్టు నిర్ధారించారు. ఈ వ్యక్తి తీవ్రవాదంపై ఓ పుస్తకాన్ని రాశారు. ఇప్పటికే ? కేసులో 2021లో అరెస్టు కూడా అయ్యాడు. మూడు రోజుల క్రితం ఇలాంటి బెదిరింపులకు దిగుతున్నాడనే 25 ఏళ్ల యువకుడిని ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇప్పుడు మహారాష్ట్రంలో మరో వ్యక్తిని అరెస్టు చేశారు. ఢిల్లీలో అరెస్టు అయిన వ్యక్తి నకిలీ బెదిరింపులకు పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసులు తెలిపారు. ఆ వ్యక్తిని రాజపురికి చెందిన శుభం ఉపాధ్యాయ్‌గా గుర్తించినట్లు సమాచారం. ఛత్తీస్‌గఢ్‌లోని రాజ్‌నంద్‌గావ్‌లో 4 విమానాలను పేల్చివేస్తానని అక్టోబర్ 16న బెదిరించిన ఓ యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని బెదిరింపుల కారణంగా విమానాలు ఆలస్యంగా నడిచాయి. మరికొన్ని రద్దు అయ్యాయి. గత కొన్ని నెలలుగా దేశవ్యాప్తంగా విమానాలు, పాఠశాలలు, మాల్స్, ఆసుపత్రులు, బ్యాంకులు, ఇతర బహిరంగ ప్రదేశాలకు బాంబు బెదిరింపులు వస్తున్నాయి. తాజాగా తిరుపతిలోని పలు హోటల్స్‌కి కూడా బాంబు బెదిరింపులు వచ్చాయి. దీంతో అర్ధరాత్రివేళ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఈ బెదిరింపులు బూటకమని తేలింది. ఎటువంటి స్పష్టమైన ఆధారాలు లేకుండా వివిధ సోర్స్ నుంచి బెదిరింపులు కాల్స్ వస్తున్నాయి. చాలా వరకు ఇవి బూటకం అని తెలిసినప్పటికీ అధికారులు రిస్క్ తీసుకోలేకపోతున్నారు. అందుకే బెదిరింపు కాల్స్ వచ్చినప్పటికీ లైట్ తీసుకోకుండా తనిఖీలు చేస్తున్నారు.

**విశాఖపట్టణంలోనూ...**

చెన్నై, విశాఖ, బెంగళూరు, విశాఖ మధ్య సర్వీసులు నిర్వహించే 6ఇ917 ? ఓంం, 6ఇ969 –ఃఒఖీ ఇండిగో ఎయిర్‌లైన్స్ విమానాలకు బాంబు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ఈ విమానాల్లో బాంబులు అమర్చినట్లు సందేశం రావడంతో అప్రమత్తమైన ఎయిర్ లైన్స్ అధికారులు. స్టేషన్ మేనేజర్ కు సమాచారం అందించగా? ఎయిర్పోర్ట్ లో విమానాన్ని నిలిపివేసి? ప్రయాణికుల్ని దింపివేశారు. భద్రతా సిబ్బంది పూర్తిస్థాయి తనిఖీలు నిర్వహించారు. మధ్య కాలంలో తరచూ ఇలాంటి మెయిల్స్, ఫోన్ కాల్స్ వస్తుండగా.. ప్రస్తుత బెదిరింపు ఆడమ్ లామ్‌జా 202 అనే 'ఎక్స్' ఖాతా నుంచి వచ్చినట్లుగా పోలీసులు వెల్లడించారు. ఇండిగో ఎయిర్‌లైన్స్ స్టేషన్ మేనేజర్ కు సాయంత్రం 05:36 గంటలకు ఈ మెసేజ్ వచ్చినట్లు తెలిపారు. మరో విమానాన్ని వైజాగ్ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేసి వెంటనే విమానాలను ఐసోలేషన్–బేకు మార్చిన సిబ్బంది.. అందులోనూ తనిఖీలు నిర్వహించారు. ఘటనలపై స్పందించిన ఓ ఎయిర్ పోర్ట్ అధికారి.. ఒక్కరోజులోనే భారత్ లోని వేరేవేరు విమాన సర్వీసులకు 62 బెదిరింపు కాల్స్ వచ్చినట్లు వెల్లడించారు. అయితే.. అవ్వన్నీ నకిలీవిగా గుర్తించారు. ప్రతీ హెచ్చరికనూ పరిగణలోకి తీసుకుని భద్రతా తనిఖీలు చేపట్టినట్లు వెల్లడించారు. వాస్తవానికి విమాన సర్వీసుల నిర్వహణకు కఠినమైన నిబంధల్ని అమలు చేస్తుంటారు. ఎలాంటి చిన్న పొరబాట్లకు అవకాశం ఇవ్వరు. అందుకే.. ఏవైనా అనుమానాస్పద, బెదిరింపు కాల్స్ వస్తే కచ్చితంగా విమానాల్ని పూర్తిగా తనిఖీలు చేస్తూ ఉంటారు. సాధారణంగా ప్రతీ విమానాన్ని ఎయిర్పోర్టులో ల్యాండ్ అయ్యి మరో ప్రయాణానికి సిద్ధమయ్యే సమయంలో పూర్తిస్థాయి భద్రతా తనిఖీలు చేస్తుంటారు. అయినా? ఇలాంటి కాల్స్ నేపథ్యంలో మరింత జాగ్రత్తగా పరిశీలిస్తుంటారు. ఇలాంటి కాల్స్ విషయంలో చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నామని, ప్రోటోకాల్ ప్రకారం అన్ని జాగ్రత్తలు తీసుకున్న తర్వాతనే సర్వీసులు నడిపిస్తున్నామని.. విశాఖ ఎయిర్పోర్ట్ మేనేజర్ వెల్లడించారు. అలానే.. తమ సర్వీసులను నమ్మి వచ్చే కస్టమర్లు, తమ సిబ్బందే తమకు ప్రధానమన్న ఇండిగో సర్వీసెస్ అధికారులు.. భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడమని ప్రకటించారుఇటీవల వస్తున్న బెదిరింపు కాల్స్ లో దాదాపు అన్నీ నకిలీగానే గుర్తించారు. అయితే.. ఈ తరహా కాల్స్ అన్నీ వీపీఎన్ (ఎఖఔ) ఉపయోగించి చేస్తుండడం వల్ల.. కాల్స్ చేస్తున్న వ్యక్తుల ఐపీ అడ్రస్ లు, లొకేషన్ వంటి వివరాలను కచ్చితంగా గుర్తించలేకపోతున్నట్లు దర్యాప్తు సంస్థల అధికారులు చెబుతున్నారు. అయినా.. ఇలాంటి ఘట నలను నిరోధించేందుకు అత్యున్నత స్థాయిలో.. వివిధ విభా గాల సమన్వయంతో పనిచేస్తున్నట్లు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఇలాంటి బెదిరింపు కాల్స్ ను అడ్డుకునేందుకు ప్రయత్నిస్తోంది. ఇప్పటికే.. అన్ని సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ లకు ప్రత్యేక అడ్వైజరీ జారీ చేసిన కేంద్రం.. నకిలీ సమాచారాన్ని సమర్థవంతంగా అడ్డుకోవాలని కోరింది.

## మోదీ బాటలో బలగాలతో డిఫెన్స్ ప్రముఖుల దీపావళి



**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తొలిసారి 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రతి సంవత్సర సరిహద్దు జవాన్లతో కలిసి దీపావళి పండుగ చేసుకోవడం, వారిలో నైతిక స్థైర్యాన్ని మరింత పెంచుతూ వస్తుండటం ఆనవాయితీగా వస్తోంది. ఈ ఏడాది మోదీ బాటలోనే ఆర్మీ ప్రముఖులంతా దేశంలోని పలు సరిహద్దుల్లో విధి నిర్వహణలో ఉన్న సాహస జవాన్లతో దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్ ఈసారి పోర్ట్ బ్లెయిర్‌లో అండమాన్ నికోబార్ కమాండ్ దళాలతో కలిసి దీపావళి వేడుకలు జరపుకోనున్నారు. ఇండియన్ ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది అరుణాచల్ ప్రదేశ్‌కు భారత రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో కలిసి వెళ్లారు. అక్కడే వీరు సరిహద్దు బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. నేవీ చీఫ్ అడ్మిర్ ద్వినేష్ త్రివేది గుజరాత్‌లోని పోర్‌బందర్ చేరుకున్నారు. అక్కడి నేవీ సిబ్బందితో కలిసి ఆయన దీపావళి వేడుకల్లో పాల్గొంటారు. పాకిస్థాన్ వైపు నుంచి నిషేధిత స్మగ్లింగ్ కార్యకలాపాలను నిరోధించేందుకు ఈ పోర్ట్ చాలా కీలకంగా ఉంది. భారత వాయిసేన చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ ఈసారి జమ్మూకశ్మీర్ సెక్టార్‌లో బలగాలతో కలిసి దీపావళి వేడుకల్లో పాల్గొంటున్నారు. ప్రతి దీపావళి పండుగను సరిహద్దుల్లోని ఫ్రంట్ పోస్ట్ బలగాలతో జరుపుకోవడం ప్రధాని పదేళ్లుగా కొనసాగిస్తుండగా, దసరా పర్వదినాన ఆయుధ పూజ నిర్వహించడాన్ని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రారంభించారు. 2019లో రక్షణ శాఖ మంత్రి ఈ ఆయుధ పూజ ప్రారంభించారు. ఆ సమయంలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో తొలి రాఫెల్‌ను ప్రవేశపెట్టేందుకు రాజ్‌నాథ్ ఫ్రాన్స్ వెళ్లివచ్చారు. రాజ్‌నాథ్ బాటలోనే ఆర్మీ చీఫ్ సహా పలువురు సీనియర్ అధికారులు సిక్కిం, పశ్చిమబెంగాల్ సహా పలు చోట్ల దసరా వేడుకలను బలగాల మధ్య జరుపుకొన్నారు.

## దీపోత్సవ్‌కు నన్ను ఆహ్వానించలేదు..

## అయోధ్య ఎంపీ ఆవేదన



**లక్నో:** సరికొత్త గిన్నెస్ రికార్డులే లక్ష్యంగా 'దీపోత్సవ్'కు అయోధ్య సిద్ధమవుతుండగా తనను మాత్రం ఈ ఈవెంట్‌కు ప్రభుత్వ యంత్రాంగం ఆహ్వానించ లేదని సమాజ్‌వాదీ పార్టీ నేత, ఫైజాబాద్ ఎంపీ అవదేశ్ ప్రసాద్ బుధవారంనాడు తెలిపారు. కలిసి చేసుకునే పండుగలను కూడా బీజేపీ రాజకీయం చేస్తోందని ఆరోపించారు. "దీపావళికి సందర్భంగా అయోధ్య వాసుందరికీ శుభాకాంక్షలు తెలియజేసుకుంటున్నాను. ఇక్కడి నుంచి ఎంపీగా గెలవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మన పండుగలను కూడా బీజేపీ రాజకీయం చేస్తోంది. సోదరభావంతో అందరూ కలిసికట్టుగా చేసుకునే పండుగ ఇది. ఇక్కడ కూడా రాజకీయాలు చేసి ప్రజలను విడగొట్టాలని బీజేపీ చూస్తోంది. నాకు ఒక పాసు కానీ, ఆహ్వానం కానీ పంపలేదు. ఈ పండుగ ఏ ఒక్క మతానికో చెందినది కాదు. నాకు పాసు ఇవ్వకపోయినా, ఆహ్వానించకపోయినా ఈరోజు నేను అయోధ్య వెళున్నాను" అని అవదేశ్ ప్రసాద్ తెలిపారు. ఈ ఏడాది జూన్‌లో జరిగి లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి లల్లూ సింగ్‌ను అవదేశ్ ప్రసాద్ ఓడించారు. హిందూ ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య.. ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోకి వస్తుంది. అయోధ్యలోని భవ్య రామాలయం ఈ ఏడాది మొదట్లో ప్రారంభమైంది. దీపావళి సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బుధవారంనాడు దీపోత్సవ్‌ను ఘనంగా నిర్వహించనుంది. సరయూనది ఒడ్డున 28 లక్షల దీపాలను వెలిగించడం ద్వారా ఈ ఏడాది సరికొత్త గిన్నెస్ రికార్డును నెలకొల్పనుంది.

## ఖలిస్తానీలను చంపించింది అమిత్ షానే

**టొరంటో:** కెనడాలో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హోంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా .. సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.

## విజయ్‌కు అంత వీజీయేం కాదు

**చెన్నై :** ముందుగా విజయ్ తన పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం నిర్వహించిన మహానాడు ఊహించిన దానికంటే ఎక్కువ విజయవంతమైనది. జనం భారీగా వచ్చారు. ఏర్పాట్లు కూడా భారీగా జరిగాయి. విజయ్ పట్ల తమిళ ప్రజలు విపరీతమైన ఆదరణ చూపించారు. కానీ ఇక్కడే చాలా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. గతంలో ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని ఏర్పాటు చేసినప్పుడు పరిస్థితులు వేరే విధంగా ఉన్నాయి. ఎంజీఆర్ తమిళనాడు రాజకీయాల్లోకి వచ్చినప్పుడు అప్పటి రోజులు వేరే విధంగా ఉన్నాయి. ఈరోజుకి రాజకీయాలలో సినీ రంగం నుంచి వచ్చిన వారి పాత్ర ఉన్నప్పటికీ.. వారి ప్రభావం కొంతవరకే.. గతంలో ఎంజీఆర్ అధికారంలోకి వచ్చారు. ఎన్టీఆర్ తిరుగులేని ప్రపంచనాన్ని సృష్టించారు. కరుణానిధి తన సత్తా చాటారు. జయలలిత ఏకంగా విప్లవనాయక అయ్యారు. కానీ తమిళనాడులో ఉదయనిధి స్టాలిన్ కుమారుడు మాత్రమే. పెద్దగా గొప్ప రాజకీయ నాయకుడు కాదు. కమలహాసన్ ఓ విఫల ప్రయోగం. విజయ్ కాంత్ కూడా అంతే.. గొప్పగా చెప్పుకునే స్థాయిలో వీరేమి ఫలితాలు సాధించలేదు. చివరికి తెలుగు నాట చిరంజీవి ప్రజారాజ్యం పార్టీ ఏర్పాటు చేసినప్పుడు.. తిరుపతిలో సభ పెట్టినప్పుడు లక్షలాదిమంది జనం వచ్చారు. ఇసుక వేస్తే రాలనంత జనం సందడి చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల్లో కేవలం 18 సీట్లు మాత్రమే వచ్చాయి. చివరికి పార్టీని కాపాడుకోవడం తెలియక.. రాజకీయాలు అర్థం కాక.. తన ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్ లో విలీనం చేశారు. చివరికి తన తమ్ముడు పవన్ కళ్యాణ్ ఏర్పాటుచేసిన జనసేన ఫలితాలు ఎలాంటివో అందరికీ తెలుసు. ఇప్పటికీ పట్టిష్టమైన నిర్మాణం అంటూ లేదు. బలమైన కార్యవర్గం లేదు. టిడిపి, బిజెపితో కలిసి పోటీ చేయాల్సిన పరిస్థితి. ఇటీవల ఎన్నికల్లో సెంట్ పెర్సెంటేజ్ రిజల్ట్ వచ్చినప్పటికీ.. అది జగన్ మీద బలమైన వ్యతిరేకత అనే విషయాన్ని ఇక్కడ కాదనలేం. 2019 ఎన్నికల్లో రెండు స్థానాల్లో పోటీ చేస్తే పవన్ కళ్యాణ్ ఓడిపోయాడు. కానీ పవన్ కళ్యాణ్ సమావేశాలు నిర్వహిస్తే భారీగా జనం వచ్చేవారు.తెలుగు, తమిళం మాత్రమే కాదు? కన్నడ, మలయాళం లోనూ సినిమా వాళు రాజకీయాలలో పెద్దగా రాణించింది లేదు. మోహన్ లాల్ కు రాజకీయాలు అంటే పడవు. మమ్ముట్టి చాలా దూరం. సురేష్ గోపి బిజెపిలో ఉన్నప్పటికీ ఆయన ప్రభావం అంతంత మాత్రమే.. ఇక కన్నడలో సుదీప్ రాజకీయాలలో వేలు పెట్టడు. దర్శన్ అత్యంత వివాదాస్పదుడు. పైగా జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు.. ఏతా వాతా చూస్తే విజయ్ పార్టీకి అవకాశాలు లేవని కొట్టి పారేయలేం. అలాగని ఆయన రాజకీయ ప్రయాణం కేక్ వాక్ అని చెప్పలేం.. జయలలిత మరణించిన తర్వాత అన్నా డీఎంకే అంపశయ్యపై ఉంది.

# వ్యూహం మార్చిన బీజేపీ



**ముంబై:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్ల గడువు మంగళవారం ముగియడంతో ఎన్నికల ప్రచారం ఒక్కసారిగా ఊపందుకుంటోంది. మహాయుతి కూటమి, మహా వికాస్ అఘాడి తమ అగ్రనేతలను ప్రచారబరిలోకి దింపుతున్నాయి. 50కి పైగా బహిరంగ సభల్లో బీజేపీ అగ్రనేతలు పాల్గొనేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సహా పలువురు ప్రముఖులు ఈ బహిరంగ సభల్లో పాల్గొంటారు.

**మోదీ ఎక్కడ, ఎన్ని..?**

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వెస్ట్ మహారాష్ట్ర, విదర్భ, ముంబై–కొంకణ్, నార్త్ మహారాష్ట్ర, మరాత్వాడాల్లో 8 పబ్లిక్ మీటింగ్స్‌లో పాల్గొంటారు. ఎక్కువ పబ్లిక్ మీటింగ్స్‌లో పాల్గొనే బాధ్యత దేవేంద్ర ఫడ్నవిస్, నితిన్ గడ్కరి, చంద్రశేఖర్ బవాంకులేకి అప్పగించారు. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ వివిధ జిల్లాల్లో 15 ర్యాలీల్లో పాల్గొంటారు. ఆయనతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల మఖ్యమంత్రులు సైతం మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు. వీటితో పాటు స్థానిక నేతలు సైతం పలు ర్యాలీలు నిర్వహించనున్నారు.

**అత్యధిక ర్యాలీల నిర్వహణ ఫడ్నవిస్‌కే**

పార్టీ వర్గాల సమాచారం ప్రకారం, కేంద్రం మంత్రి అమిత్‌షా 20 ర్యాలీలు, నితిన్ గడ్కరి 40 ర్యాలీలు నిర్వహించనుండగా, దేవేంద్ర ఫడ్నవిస్ 50 ర్యాలీలు నిర్వహిస్తారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బవాంకులే 40 ర్యాలీలు నిర్వహిస్తారు.

**హర్యానా తరహాలోనే..**

హర్యానా ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాన్నే మహారాష్ట్ర ఎన్నికల్లోనూ అనుసరించాలని బీజేపీ వ్యూహంగా ఉంది. హర్యానాలో మోదీ, అమిత్‌షా కొన్ని ర్యాలీల్లోనే పాల్గొని ప్రచారం సాగించారు. ఎక్కువ ర్యాలీలు స్థానిక నేతలే నిర్వహించారు. హర్యానాలో కమలనాథుల వ్యూహం ఫలించింది. ఊహించిన దానికంటే ఎక్కువ సీట్లలో గెలిచి, వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనతను బీజేపీ దక్కించుకుంది. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకే విడతలో నవంబర్ 20న జరుగనున్నాయి. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. ఏక్‌నాథ్ షిండే సారథ్యంలోని శివసేన, అజిత్ పవార్ సారథ్యంలోని ఎన్‌సీపీతో కలిసి బీజేపీ మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే పట్టుదలతో ఉంది. కాగా, మహారాష్ట్రలో ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు రాబట్టిన 'మహా వికాస్ అఘాడి' ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో కూడా ఫలితాలు తమకు అనుకూలంగా ఉంటాయనే నమ్మకంతో ఉంది.

# భారత్‌లో కింగ్ చార్లెస్ దంపతుల సీక్రెట్ పర్యటన




కింగ్ చార్లెస్ చార్లెస్ – 3 క్వీన్ కెమిల్లా దంపతులు ఎలాంటి హంగూ ఆర్భాటం లేకుండా నాలుగు రోజులపాటు బెంగళూరు నగరంలో గడిపారు. వెల్నెస్ ట్రీట్‌మెంట్ కోసం నగర శివారులోని సౌక్య ఇంటర్నేషనల్ హోలిస్టిక్ హెల్త్ సెంటర్‌కు (ఎస్ఐహెచ్‌ఎచ్‌సీ) విచ్చేశారు. అక్టోబర్ 27న చేరుకోగా 30న (బుధవారం) చికిత్స ముగిసింది. రాజుగా కింగ్ చార్లెస్ సింహాసనాన్ని అధిష్టించిన తర్వాత ఆయన భారత్‌ను సందర్శించడం ఇదే తొలిసారని 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' కథనం పేర్కొంది. ప్రైవేట్ పర్యటన కావడంతో బహిరంగంగా ఎక్కడా మాట్లాడకుండా గడిపారని తెలిపింది. తిరిగి బుధవారం భారత్ నుంచి బయలుదేరి వెళ్లినట్లు సమాచారం. కింగ్ చార్లెస్ దంపతులు ఈ నెల 21 నుంచి 26 మధ్య కామన్వెల్త్ ప్రభుత్వాధినేతల సమావేశానికి హాజరైన తర్వాత సమోవా నుంచి నేరుగా భారత్‌కు సీక్రెట్‌గా వచ్చినట్లు సదరు కథనాలు తెలిపాయి. వారు బెంగళూరులోని ఓ వెల్‌నెస్ సెంటర్‌లో బస చేస్తున్నట్లు పేర్కొంది. కింగ్ చార్లెస్3 దంపతులు ఈ నాలుగు రోజులు ఉదయాన్నే యోగా సెషన్‌తో దినచర్యను ప్రారంభించారని సంబంధిత వర్గాలు తెలిపాయి. యోగా తర్వాత అల్పాహారం, మధ్యాహ్న భోజనం చేయడానికి ముందు ఆయుర్వేద చికిత్స, భోజనం తర్వాత విశ్రాంతి తీసుకున్నారు. ఆ తర్వాత మరొక రౌండ్ చికిత్సలు చేయించుకునేవారు. చివరిగా యోగా సెషన్‌లో పాల్గొన్నారు. ఇక 9 గంటలకు రాత్రి భోజనం చేసేవారని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది.

కాగా కింగ్ చార్లెస్ బెంగళూరు నగరంలో పర్యటించడం ఇదే తొలిసారి కాదు. రాజుగా సింహాసనాన్ని అధిష్టించడానికి ముందు గత దశాబ్ద కాలంలో మొత్తం తొమ్మిది సార్లు ఆయుర్వేద చికిత్స చేయించుకున్నారు. అందులో మూడు సార్లు దీపావళి పండగని వెల్నెస్ సెంటర్‌లోనే జరుపుకున్నారు. 2019లో చార్లెస్ 71వ పుట్టినరోజు కూడా అక్కడే జరిగింది.

కాగా కింగ్ చార్లెస్, క్వీన్ కెమిల్లా ఇద్దరూ ప్రస్తుతం విదేశాల పర్యటనలో ఉన్నారు. కామన్వెల్త్ ప్రభుత్వాధినేతల సమావేశానికి హాజరయ్యేందుకు సమోవా వెళ్లి, అక్కడి నుంచి నేరుగా ఇండియా వచ్చారు. కాగా కింగ్ చార్లెస్‌కు క్యాన్సర్ నిర్ధారణ అయిన తర్వాత వారికి ఇదే తొలి విదేశీ పర్యటన కావడం విశేషం.

ఇదిలావుంచితే నోబెల్ గ్రహీత ఆర్చ్ బిషప్ డెస్మండ్ టుటుతో పాటు ఆస్కార్ విజేత, హాలీవుడ్ నటి ఎమ్మా థాంప్సన్, డచెస్ ఆఫ్ యార్క్ సారా ఫెర్గూసన్, మధ్య ఆసియా, ఐరోపాలోని రాజకుటుంబాలతో పాటు అనేక మంది ప్రముఖులు ఎస్ఐహెచ్‌ఎచ్‌సీలో చికిత్స చేయించుకున్నారు. ఆయుర్వేదం, హోమియోపతి, నేచురోపతి, యోగాతో కూడిన సమగ్ర వైద్య విధానానికి ఈ కేంద్రం ప్రపంచ ప్రఖ్యాతిగాంచింది.

# ప్రభుత్వ ఉద్యోగులకు యోగి అదిరిపోయే గిఫ్ట్



**లక్నో:** దీపావళి పండుగ సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అదిరిపోయే గిఫ్ట్ ఇచ్చారు. అక్టోబర్ 31వ తేదీన పండుగ సెలవు ఉండగా, అదనంగా నవంబర్ 1వ తేదీని కూడా హాలిడేగా ప్రకటించారు. నవంబర్ 2వ తేదీ శనివారం, 3వ తేదీ ఆదివారం కావడంతో ఉద్యోగులకు వరుసగా నాలుగు రోజులు సెలవు దక్కినట్టు అవుతుంది. ప్రభుత్వ నిర్ణయంతో ఉద్యోగులంతా తమ కుటుంబ సభ్యులతో ఎక్కువ సేపు పండుగ సంబరాల్లో పాలుపంచుకునే అవకాశం కలుగుతుంది. దీపావళి పండుగ సందర్భంగా అదనంగా మరోరోజు సెలవు పొడిగించడంతో ప్రభుత్వ కార్యాలయాలు, సెకండరీ స్కూళ్లన్నీ నవంబర్ 1న మూతపడతాయి. ఈ ఏడాది దీపావళి వేడుకలు అక్టోబర్ 31వ తేదీన మొదలై నవంబర్ 1వ తేదీ సాయంత్రం వరకూ కొనసాగుతాయి. హిందూ ఆధ్యాత్మిక కేంద్రమైన అయోధ్య.. ఫైజాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలోకి వస్తుంది. అయోధ్యలోని భవ్య రామాలయం ఈ ఏడాది మొదట్లో ప్రారంభమైంది. దీపావళి సందర్భంగా ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం బుధవారంనాడు దీపోత్సవ్‌ను ఘనంగా నిర్వహించనుంది. సరయూనది ఒడ్డున 28 లక్షల దీపాలను వెలిగించడం ద్వారా ఈ ఏడాది సరికొత్త గిన్నెస్ రికార్డును నెలకొల్పనుంది.

**ఉత్తరాఖండ్‌లోనూ...**

కాగా, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ బాటలోనే ఉత్తరాఖండ్ ప్రభుత్వం కూడా ఒకరోజు అదనపు హాలిడేను ప్రకటించింది. నవంబర్ 1న కూడా హాలిడే ప్రకటించడంతో శని, ఆదివారాలతో కలిసి నాలుగు రోజుల పాటు ప్రభుత్వ ఉద్యోగులకు ఫెస్టివల్ బ్రేక్ లభిస్తుంది.

# తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం

-మొదటిపేజీ తరువాయి

నెరవేరుతుందని, మాట ఇచ్చాక మరో చర్చకు తావుండదని అన్నారు. చర్చకు అవకాశం ఇచ్చారంటే వారు కాంగ్రెస్ పార్టీ ద్రోహులేనని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నో దశాబ్దాల ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చి సోనియా గాంధీ సఫలీకృతం అయ్యారని, ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా జనాలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారని కొనియాడారు. తామంతా మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ కండువా కప్పుకున్న ప్రతి ఒక్కరిపైనా ఉందని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

పార్టీ అజెండాతోనే ప్రజల్లోకి వెళ్లామని, పార్టీ విధానాన్ని అమలు చేయడమే ప్రభుత్వ విధానమని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తనకంటూ ప్రత్యేక గుర్తింపు ఏమీ లేదని, కాంగ్రెస్ పార్టీనే గుర్తింపు ఇచ్చిందని అన్నారు. అందరూ కష్టపడితేనే తనకు సీఎం బాధ్యత వచ్చిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బాధ్యతగా పని చేస్తే కృషికి తగ్గ ఫలితం లభిస్తుందని పార్టీ శ్రేణులకు హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీని ఆచరించే క్రమంలో అభ్యంతరకరంగా వ్యవహరించిన ఎవరినైనా పార్టీ క్షమించబోదని హెచ్చరించారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై కూడా ఉన్నప్పటికీ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు కూడా ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ మేరకు గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన కుల గణనపై అవగాహన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి



మాట్లాడారు.

**తెలంగాణ నుంచే మోదీపై యుద్ధం**

నవంబర్ 31లోగా రాష్ట్రంలో కులగణన పూర్తి చేసి భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. కుల గణనపై తెలంగాణ మోడల్ రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందని సీఎం రేవంత్ విశ్వాసం వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచే ప్రధాని మోదీపై యుద్ధం ప్రకటించాలని అన్నారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చాక సామాజిక, ఆర్థిక, రాజకీయ కులగణన చేస్తామని సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ కూడా ప్రజలకు మాటిచ్చారని ప్రస్తావించారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు వీలుగా 33 జిల్లాలకు 33 మంది పరిశీలకులను నియమించాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా సూచించారు.

కులగణన ఎక్స్ రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిది.. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానం.భవిష్యత్ లో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో మన మోడల్ ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్ ను కేంద్రానికి పంపుతాం. ప్రతిపక్షాలు ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించాం. రాజకీయ మనుగడ కోసం అడ్డంకులు సృష్టించినా 10నెలల్లో 50వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించాం.గ్రూప్ 1 విషయంలోనూ ప్రతిపక్షాలు రకరకాల అపోహలు సృష్ఠించి అడ్డుకోవాలని చూశాయి.జీవో ఇచ్చినపుడు, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు ఇచ్చినపుడు కోర్టుకు పోలేదు.కానీ మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జీవో 29పై కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారు. సుప్రీంకోర్టు కూడా వారి పిటిషన్ ను కొట్టేసింది. కొంతమంది అగ్రవర్ణాల కోసమే గ్రూప్ 1 నిర్వహిస్తున్నారని, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఒక వాదన తీసుకొచ్చారు... సెలక్ట్ అయిన 31,383 మందిలో 10శాతం లోపు మాత్రమే అగ్రవర్ణాలు ఉన్నారని అన్నారు. 57.11 శాతం బీసీలు,15.38 శాతం ఎస్సీలు, 8.87 శాతం ఎస్టీలు, 8.84 ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారు.

స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారు. పార్టీకి నష్టం చేకూర్చేలా ఎవరైనా ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ సహించదు. రేవంత్ రెడ్డి చట్టాన్ని అమలు చేస్తాడు తప్ప... వ్యక్తిగత ఎజెండాతో పనిచేయడు. ప్రతిపక్షాల కుట్రలను ప్రతీ ఒక్కరు తిప్పికొట్టాలని అన్నారు.

# అరెస్ట్.. ఖాయమేనా...
# తెలంగాణలో కొనసాగుతున్న టెన్షన్

**హైదరాబాద్ :** తెలంగాణలో పొలిటికల్ బాంబులు ఈ దీపావళి ముగిసిన వెంటనే గట్టిగా పేలే అవకాశాలు కనిపిస్తున్నాయి. గత రెండు రోజులుగా జరిగిన పరిణామాలు ప్రారంభమేనని రాబోయే రోజుల్లో ఇంకా ఎన్నో వేధింపులు ఉంటాయని పోరాటానికి అందరూ సిద్దంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. ఖచ్చితమైన సమాచారం ఏదో లేకపోతే ఆయన అలా ట్వీట్ చేసి ఉండరని రాజకీయవర్గాలు చెబుతున్నాయి. దీపావళి తర్వాత పెద్ద బాంబులు పేలుతాయని పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. ఈ క్రమంలో ఆయన ఆషామాషీగా ఆ ప్రకటన చేయలేదని .. తెర వెనుక ఏదో జరుగుతోందని కేటీఆర్ ట్వీట్‌తో స్పష్టమయిందని అంచనాకు వస్తున్నారు. . ఏం పీక్కుంటారో పీక్కోవాలని అన్నారు. పొంగులేటి ఇంటిపై ఈడీ దాడులు చేసి చాలా రోజులు అయిందని కనీసం అధికారికంగా ఒక్క ప్రకటన కూడా ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. తమను ఇబ్బంది ఉద్దేశపూర్వకంగా తప్పుడు కేసులు పెడితే తాము న్యాయపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. అది జరిగిన రెండు రోజులకే కీలక పరిణామాలు చోటు చేసుకు న్నాయి. తాజాగా మరికొన్ని పరిణామాలు చోటు చేసుకోవడం ఖాయంగా కనిపిస్తోంది. పదేళ్ల పాటు అధికారంలో ఉన్న



ముఖ్య నేతలు, ప్రస్తుత ప్రజాప్రతినిధులపై అరెస్ట్ వంటి కీలక చర్యలు తీసుకోవాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఏపీలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబును అరెస్టు చేసినప్పుడు గవర్నర్ పర్మిషన్ తీసుకోలేదు. అందుకే ఈ అంశం రాజకీయంగా దుమారం రేగింది. సీబీఐ కోర్టు ఈ ప్రోటోకాల్ పాటించనందున చార్జిషీట్లను పరిగణనలోకి తీసుకోకుండా పెండింగ్ లో పెట్టింది. ఇప్పుడు అవినీతి కేసుల్లో గత తెలంగాణ ప్రభుత్వ పెద్దల్ని అరెస్టు చేయాలంటే గవర్నర్ అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం వ్యూహాత్మకంగా వ్యవహరిస్తోందని ఇప్పటికే అనుమతుల ప్రక్రియ పూర్తయిందన్న ప్రచారాన్ని కాంగ్రెస్ నేతలు చేస్తున్నారు. ఏ కేసులో అరెస్టు చేస్తారు.. ఎవరిని అరెస్టు చేస్తారన్నది సస్పెన్స్‌గానే ఉంది. ఫార్ములా ఈ రేసు కోసం రూ. 55 కోట్లను నిర్వహణ సంస్థకు చెల్లించారు. ఇలా చెల్లించడానికి కనీస అనుమతులు లేవు. అంటే అనధికారి కంగా చెల్లించారు. ఇది తీవ్రమైన నేరం. కేటీఆర్ మౌఖిక ఆదేశాల ద్వారానే చెల్లించామని బాధ్యుడైన సీనియర్ ఐఏఎస్ అధికారి అర్వింద్ కుమార్ అంతర్గత విచారణ అధికారులకు వివరణ ఇచ్చారు. ఇప్పుడు ఈ కేసును ఏసీబీకి ఇచ్చారు. ఈ కేసు మాత్రమే ప్రత్యక్షంగా కనిపిస్తోంది. ఈ కేసును పరిగ ణనలోకి తీసుకుంటే.. కేటీఆర్ ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. అయితే లీగల్ ప్రాసెస్ ప్రకారం ముందుగా నోటీసులు ఇవ్వడం .. విచారణకు పిలవడం వంటివి చేస్తారని అనుకుంటున్నారు. ఈ రూ. 55 కోట్లు పూర్తిగా అనధికా రికంగా తరలించినవి కావడం.. సమర్థించుకోవడానికి లేని పరిస్థితి బీఆర్ఎస్‌కు ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# ఇప్పటికప్పుడు ఎన్నికలు వచ్చినా..
# బీఆర్ఎస్‌కు వంద సీట్లు

-మొదటిపేజీ తరువాయి

రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు.

**రేవంత్‌పై జోకులు పేలుతున్నయ్..**

ఆరు మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిదండ్రులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా మాట్లాడుతూ పోతే.. గ్రూప్–1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలి? అన్నారు.

**రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్న హరీశ్ రావు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందు తన కుర్చీని కాపాడుకోవాలని... పక్కనున్న వాళ్లు తనను ఫినిష్ (రాజకీయంగా) చేయకుండా జాగ్రత్తపడాలని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. తనను దించేయకుండా ఆయన అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని, కానీ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి, పేదల ఇళ్ల కూల్చివేతకు వ్యతిరేకమన్నారు.

మల్లన్న సాగర్ నిర్వాసితుల కాలనీని చూస్తే రాజమౌళి సినిమాను తలపిస్తుందన్నారు. మూసీ పరీవాహక బాధితులకు మల్లన్న సాగర్ బాధితులకు మించిన పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గచ్చిబౌలి భూముల్లో ఇళ్లు కట్టివ్వాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చెప్పినట్లు పాదయాత్రకు సిద్ధమని, హైదరాబాద్ నుంచి వాడపల్లి వరకు పాదయాత్ర చేద్దామని, అయితే రేవంత్ రెడ్డి సెక్యూరిటీ లేకుండా రావాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పెట్టిన భిక్షతోనే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి తమను డీల్ చేయడం పక్కన పెట్టి తన కుర్చీని కాపాడుకోవాలని హితవు పలికారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాదైనా ఆరు మంత్రి పదవులు నింపలేకపోయారని విమర్శించారు. ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ పార్టీకి వంద సీట్లు ఖాయమన్నారు.

**రాజకీయ సన్యాసం తీసుకోకుండా ఎంపీగా ఎందుకు పోటీ చేశావ్..?**

మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. తాను కొడంగల్‌లో ఓడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు.

**ఇండ్లను కూల్చి మాల్స్ కట్టొద్దంటున్నాం..**

కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు ఎకరా భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు. ఇండ్లను కూలగొట్టి మాల్ కట్టొద్దని అంటున్నామని.. ఏక్ పోలీసింగ్ కోసం పోలీసుల పోరు జరుపుతున్నారని.. రేవంత్ చెప్పిందే వారు అడుగుతున్నారన్నారు. తల్లి పిల్లల్ని నమ్మనట్లుగా హోంశాఖను తనవద్దే ఉంచుకొని నమ్మకపోతే ఎలా? అంటూ ధ్వజమెత్తారు. అంబేద్కర్ విగ్రహానికి సీఎం దండ వేయరని.. అక్కడికి ఎవరినీ వెళ్లనీయరంటూ హరీశ్‌రావు ధ్వజమెత్తారు.

## ఏం చేసినా ప్రతిపక్ష నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారు

-మొదటిపేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డీలు కడుతోందన్నారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ మేనిఫెస్టోలో ప్రకటించని హామీలను కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కులగణన చేపట్టాలని ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వాన్ని విమర్శించడమే బీఆర్ఎస్ నేతలు పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. వెనుకబడిన కులాలపై బీఆర్ఎస్‌కు ఏమాత్రం ప్రేమ లేదని మండిపడ్డారు. తెలంగాణ పీసీసీ చీఫ్‌గా బలహీన వర్గాలకు చెందిన నాయకుడే ఉన్నాడని వెల్లడించారు.

## జనవాసాల మధ్య టపాసులు వద్దు

-మొదటిపేజీ తరువాయి

ఈ పండుగ సందర్భంగా జరిగే అగ్ని ప్రమాదాలను నివారించడానికి టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్రం మొత్తం, జంట నగరాల్లో బాణసంచా దుకాణాలు చిన్న చిన్న గల్లీల్లో ఏర్పాటు చేయడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు.హైదరాబాద్‌లో అబిడ్స్‌తో పాటు, యుకత్ పురలోని చంద్రా నగర్‌లో టపాసుల దుకాణాలు వల్ల రెండు అగ్ని ప్రామాదాలు జరిగాయి.. అదృష్టవశాత్తు పెద్దగా ప్రమాదం జరగలేదన్నారు. బాణసంచా దుకాణాల వల్ల ఎలాంటి అగ్ని ప్రమాదాలు జరగకుండా.. ఆ టపాసుల దుకాణాలని మైదాన ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకునే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని హైదరాబాద్ జిల్లా అధికారులకు సూచించారు.వెంటనే ఎక్కడైనా చిన్న చిన్న గల్లీల్లో జననివాస ప్రాంతాల్లో , వ్యాపార ప్రదేశాల్లో ఎలాంటి టపాసుల దుకాణాలు నిర్వహించే వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వాటికి ప్రత్యామ్నాయంగా హైదరాబాద్‌లోని ఖాళీ ప్రదేశాలు, క్రీడా మైదానాలు, పాఠశాల వంటి ప్రాంతాల్లో దుకాణాలు పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైనా నివాస ప్రాంతాల మధ్య టపాసుల దుకాణాలు ఉంటే సంబంధిత ఏరియా అధికారి బాధ్యత వహించాలన్నారు. ప్రమాదాలు నివారించడానికి అందరి సామాజిక బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఎక్కడైనా జనావాసాలు నివాస సముదాయాల్లో టపాసులు అమ్ముతుంటే సంబంధిత అధికారికి ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు

## మద్యం అమ్మకాల్లో తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

చేస్తున్న ఖర్చులకు సంబంధించిన జాబితాను ఎన్ఐపిఎఫ్‌పి విడుదల చేసింది.

**టాప్‌లో తెలంగాణ**

2022–23 సంవత్సరంలో తెలంగాణలో సగటున ఓ వ్యక్తి మద్యంపై చేసిన ఖర్చు రూ.1623గా ఎన్ఐపిఎఫ్‌పి తెలిపింది. దేశవ్యాప్తంగా ఇదే అత్యధికంగా పేర్కొంది. ఆ తరువాత రూ.1306 ఖర్చుతో రెండో స్థానంలో ఆంధ్రప్రదేశ్ ఉంది. రూ.1245తో పంజాబ్ మూడోస్థానంలో, రూ.1227తో ఛత్తీస్‌గఢ్ నాలుగోస్థానంలో ఉండగా, రూ.1156తో ఒడిస్సా ఐదో స్థానంలో ఉన్నాయి. తెలంగాణలో ఏదైనా పార్టీలో మద్యం తీసుకోవడం సంప్రాదాయంగా వస్తోంది. దీంతో ఎవరైనా ఇంట్లో చిన్నపాటి ఫంక్షన్ అయినా ఫుడ్‌తో పాటు మద్యం తప్పకుండాఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలో దీనిని ఓ సంప్రదాయంగా చూస్తారు. దీంతో మద్యంపై ఎక్కువ ఖర్చుచేస్తున్న రాష్ట్రాల జాబితాలో తెలంగాణ మొదటిస్థానంలో నిలిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో దేశంలో ఎక్కువగా మద్యంపై ఖర్చుచేసే రాష్ట్రాల్లో ఏపీ ఉండగా.. రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ మొదటి జాబితాలో ఉంది.

**చివరి స్థానంలో వెస్ట్‌బెంగాల్**

మద్యంపై ఓ వ్యక్తి అతి తక్కువ ఖర్చు చేస్తున్న రాష్ట్రాల జాబితాలో వెస్ట్ బెంగాల్ మొదటివరుసలో ఉంది. 2022–23 సంవత్సరంలో పశ్చిమబెంగాల్‌లో సగటున ఓ వ్యక్తి మద్యంపై కేవలం రూ.4మాత్రమే ఖర్చు చేశారు. దేశంలో జనాభా ఎక్కవ కలిగిన ఉత్తరప్రదేశ్‌లో ఓ వ్యక్తి సగటున మద్యంపై ఏడాదిలో చేసిన ఖర్చు రూ.49 మాత్రమే ఆ తరువాత రాజస్థాన్ రూ.140, త్రిపుర రూ.148 ఖర్చు చేశాయి. మధ్యప్రదేశ్‌లో ఓ వ్యక్తి మద్యంపై సగటున ఖర్చుచేసిన మొత్తం రూ.197 కాగా, మహారాష్ట్రలో ఈ ఖర్చు రూ.346గా ఉంది. హర్యానాలో రూ.812 కాగా తమిళనాడులో ఈ ఖర్చు రూ.841గా ఉంది.

## తుదిదశకు కాళేశ్వరం విచారణ

-మొదటిపేజీ తరువాయి

వివరాలనూ విచారణ కమిషన్ సేకరించింది. డీపీఆర్ అంశాలు కూడా కమిషన్‌కు చేరాయని భావిస్తున్నారు. డీపీఆర్‌ను అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని అధికారులు స్ప,?టం చేశారు. కాళేశ్వరం డిజైన్లనూ ఫైనల్ చేయాలని కేసీఆర్ ఆదేశించారని ఇందుకు సంబంధించి పలు సమావేశాలు, మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్‌కు చేరినట్లుగా ప్రచారం జరుగుతోంది. విచారణ కమిషన్‌కు చేరిన ఫైళ్లలో ఉన్నతాధికారులు, కాళేశ్వరం బాధ్యతలు చూసిన సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏఈలు తీసుకున్న నిర్ణయాలు ఉన్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యానికి రకరకాల కారణాలు ఉన్నాయనీ, అందులో బ్లాకులు కుంగడానికి, సీపేజీలు రావడానికి పిల్లర్ల కింద ఇసుక కదిలిపోవడమే కారణమని ఇప్పటికే నివేదికలు ఇచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ అధికారుల స్థాయిలో క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేస్తున్నారు. దీంతో అధికారులు ఒక్కటి కూడా దాచడానికి అవకాశం లేకుండా పోతోంది. ఆ ప్రాజెక్టు వ్యవహారంలో జరిగింది మొత్తం విచారణ కమిషన్‌కు వెల్లడించారని చెబుతున్నారు.అధికారుల స్థాయిలో విచారణ దాదాపుగా పూర్తి కావడంతో తదుపరి విచారణకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను పిలిచే అవకాశం ఉందని జలసౌధలో ప్రచారం జరుగుతోంది. అధికారుల వాంగ్మూలాలు అన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావును బుక్ చేసేలా ఉన్నాయి. ప్రాజెక్టు వైఫల్యానికి కారకులను తేల్చే క్రమంలో ఎవరినైనా పిలుస్తామనీ, విచారణకు రాకపోతే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుం టామని గతంలో జస్టిస్ ఘోష్ చెబుతున్నారు. ఎన్డీఎస్‌ఏ, పోలీస్ విజిలెన్స్ నివేదికల ఆధారంగా కమిషన్ విచారణ చేస్తారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తే ఈ కేసు సంచలనం అవుతుంది.

## ఉద్యోగులకు 3.64శాతం పెంచిన ప్రభుత్వం.. 17 వాయిదాల్లో చెల్లింపు..!

ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీపికబురు చెప్పింది. డీఏ 3.64శాతం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెరిగిన డీఏ 2022 జూలై ఒకటో తేదీ నుంచి వర్తించనున్నది. డిసెంబర్ ఒకటిన చెల్లించే నవంబర్ జీతంతో కలిపిన పెరిగిన డీఏ ప్రభుత్వం చెల్లించనున్నది. 2022 జులై ఒకటి నుంచి ఈ నెల వరకు డీఏ బకాయిలు జీపీఎఫ్ ఖాతాలో జమ చేయనున్నది. సీపీఎస్ ఉద్యోగులకు డీఏ బకాయిలు 10శాతం ప్రాన్ ఖాతాకు జమవుతాయి. సీపీఎస్ ఉద్యోగులకు మిగతా 90శాతం 17 వాయిదాల్లో చెల్లించనున్నారు. సీపీఎస్ ఉద్యోగులకు 2025 ఫిబ్రవరి నుంచి 17 వాయిదాల్లో చెల్లించినట్లు ప్రభుత్వ పేర్కొన్నది. జీపీఎఫ్ ఖాతాలు లేని ఫుల్‌టైమ్ కంటింజెంట్ ఉద్యోగులకు సైతం 17 వాయిదాల్లో చెల్లించనున్నది. రిటైర్డ్ ఉద్యోగులకు డీఏ బకాయిలను జనవరి నుంచి 17 వాయిదాల్లో జమ చేయనున్నది.

## ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే..





జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

**వికారాబాద్, శుభ తెలంగాణ:** ప్రభుత్వ పథకాలు పేద ప్రజలకు అందే దిశగా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్ తెలిపారు బుధవారం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వేపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, రిసోర్స్ పర్సన్, అంగన్వాడి టీచర్లకు మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ ఎన్యుమరేటర్లకు సర్వేలో చేపట్టాల్సిన విధి విధానాలపై మార్గదర్శకాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. సర్వే చేపట్టే క్రమంలో జ్ఞానము, నైపుణ్యం తో పాటు తమ ప్రవర్తన వైఖరి సున్నితంగా ఉండవలసిన అవసరం ఉందని ఆయన ఆయన హితవు పలికారు. ప్రజల జీవితాలకు సంబంధించిన విషయం కాబట్టి ప్రొఫార్మాను క్షుణ్ణంగా చదివి ఎలాంటి తప్పులు లేకుండా వివరాలను పొందుపరచాలని ఆయన సూచించారు. ఏమైనా సందేహాలు ఉంటే నివృత్తి చేసుకొని ఇచ్చిన ఫారాల్లో సమాచారాన్ని క్రోడీకరించాలని ఆయన తెలిపారు. తొందర పాటుతో కాకుండా అప్రమత్తంగా వుంటూ ఓపిగ్గా, మన బాధ్యతగా విధులను నిర్వహించాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో సిపిఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, మెప్మా పీడీ రవికుమార్ పాల్గొన్నారు.

# భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలి..





**జిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్**

**కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమం**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** భవిష్యత్ తరాల కోసం భూగర్భ జలాల సంరక్షణ పై దృష్టి సారించాలనిజిల్లా భూగర్భ జల శాఖ అధికారి రవిశంకర్ తెలిపారు. భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో బుధవారం కొత్తగడి పాఠశాలలో సీడ్ స్వచ్ఛంద సంస్థ నేషనల్ హైడ్రాలోజి ప్రాజెక్ట్ ద్వారా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డిజిడబ్ల్యూ రవి శంకర్ మాట్లాడుతూ...జిల్లాలో సాగునీటి ప్రాజెక్టులు లేనందున, వ్యవసాయ రంగం భూగర్భ జలాలపై ఆధారపడి ఉందని ఈ పరిస్థితుల్లో భూగర్భ జలాలు పెంపొందించేందుకు రైతులు పొలాల్లో వర్షపు నీరును ఒడిసి పట్టడానికి, నీటి కుంటల నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లాలో ప్రధానంగా భూగర్భజలాల అదనపు వినియోగం మరియు వృధాను నియంత్రించడానికి, ఆరుతడి పంటలను ఎంచుకొని బిందు



సేద్యం పద్ధతులను పాటించాలని తెలిపారు. బోర్ వెల్ పాయింట్ కోసం రైతులు కొబ్బరికాయ పద్ధతులు అనుసరించకూడదని,

రైతులు భూగర్భ జల శాఖను సంప్రదిస్తే బోర్ వెల్ పాయింట్ కోసం శాస్త్రీయంగా సర్వే చేసి ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి హాజరైన సీడ్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ఎస్. నాగబ్రహ్మ చారి మాట్లాడుతూ... అవగాహన కార్యక్రమాలతో విద్యార్థుల ద్వారా వారి తల్లితండ్రులకు, ఇతర రైతులకు, మహిళలకు భూగర్భ సంరక్షణ పద్ధతులు, నీటి పొదుపు వివరాలను తెలియ చెప్పాలనేదే తమ సంస్థ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వకృత్వ పోటీలు ద్వారా విద్యార్థులను అలోచింప చేసి వారికీ బహుమతులు అతిథుల ద్వారా అందచేయడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, విద్యార్థులచే జల ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. భూగర్భజలాల ప్రాముఖ్యత, సవాళ్లు మరియు స్థిరమైన భూగర్భజల నిర్వహణ చర్యల గురించి విద్యార్థులకు మ్యాజిక్ షో ద్వారా వివరించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా భూగర్భ జాలశాఖ హైడ్రో జియోలాజిస్ట్ వజీయుద్దిన్, డాక్టర్ కె. భాగ్య, జియోఫిసిస్ట్ వ్యవసాయ విస్తరణ అధికారి సరిత, ప్రధానోపాధ్యాయులు వీరకాంతం, దత్తత్రేయ, కేశవపల్లి, వికారాబాద్ ఎఫ్పిఓ డైరెక్టర్ లు అంజయ్య, వాళ్య, సీడ్ స్వచ్ఛంద సిబ్బంది రవికుమార్, అమరేశ్వర చారి, మేజీషియన్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు, విద్యార్థులను ఎవరైనా వేధిస్తే కఠిన చర్యలు...





**విద్యార్థులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం**

**వికారాబాద్ పట్టణ సిఐ భీమ్ కుమార్**

**వికారాబాద్, శుభ తెలంగాణ:** బుధవారం జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, ఆదేశాలమేరకు వికారాబాద్ పట్టణం లోని గౌతమి జూనియర్ కాలేజ్ లో విద్యార్థులకు వికారాబాద్ జిల్లా పోలీస్ కళాబృందం తో షీ టీమ్, డ్రగ్స్ వాడటం వలన కలిగే అనార్థాలు, సైబర్ నేరాలు మొదలగు విషయాల పట్ల అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి వికారాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ బి.భీమ్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, నిషేధం గురించి, రోడ్డు భద్రత మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ ,బ్యాంకింగ్, ఆన్లైన్ మోసాల గురించి, మహిళలపై జరుగుతున్న నేరాల గురించి, అత్యవసరమైన సమయం లో 100 డయల్,షీ టీమ్ వినియోగం గురించి మొదలగు విషయాల పట్ల అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్మెంట్ సమాజం లో శాంతి భద్రతలను కాపాడుకుంటూ, ప్రజా సేవలో ఎల్లపుడూ ముందు ఉంటుంది. ఎవరికైనా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పోలీస్ అధికారులకు నిర్మొహమాటంగా సంప్రదించాలని, ముఖ్యంగా మహిళలు, బాలికలు , విద్యార్థినిలు తమ పైన జరిగే నేరాలను , వేధింపుల గురించి వెంటనే పోలీస్ అధికారులకు సంప్రదించి సహాయం తీసుకోవాలని, ఎల్లప్పుడు వికారాబాద్ పోలీస్ అధికారులు వెన్నంటే ఉంటాం అని, స్కూల్స్ మరియు కాలేజ్ లకు వెళ్ళే బాలికలను రైల్వే స్టేషన్ లలో గాని , బస్ స్టేషన్ లలో గాని, చౌరస్తాలలో గాని, కాలేజ్, స్కూల్స్ దగ్గరలలో గాని, బస్సులు, ఆటోల దగ్గరలోగాని ఎవరైనా వేధిస్తే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మహిళలు, విద్యార్థినులు కూడా ఎవరైనా ఇబ్బంది పెడితే డైల్ 100 కు గాని షీ టీమ్ అధికారులకు గాని తెలియజేయాలని ఇన్స్పెక్టర్ భీమ్ కుమార్ తెలిపారు. కార్యక్రమం లో గౌతమి కాలేజ్ ప్రిన్సిపాల్ , జిల్లా కళజాత బృందం అధికారులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రూప్-3 పరీక్షల షెడ్యూల్ విడుదల..!!




**హైదరాబాద్, శుభ తెలంగాణ:** తెలంగాణ గ్రూప్-3 పరీక్షల షెడ్యూల్ విడుదలైంది. వచ్చేనెల 17, 18 తేదీల్లో గ్రూప్-3 పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం ఓ ప్రకటన విడుదల చేసింది.

వచ్చేనెల 17న రెండు సెషన్లలో రెండు పేపర్లకు పరీక్ష జరగనుంది.

17న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు మొదటి సెషన్‌లో ఫస్ట్ పేపర్ పరీక్ష నిర్వహిస్తారు. మధ్యాహ్నం మూడు గంటల నుంచి 5:30 వరకు సెకండ్ పేపర్ పరీక్ష జరుగుతుంది. 18న తేదీన పేపర్-3 ఉదయం 10 గంటల నుంచి 12:30 వరకు జరుగుతుంది. ఇక.. నవంబర్ 10వ తేదీ నుంచి అభ్యర్థులు హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశం ఇచ్చింది. అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

## సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా చేపట్టాలి



**చేవెళ్ల, శుభ తెలంగాణ :** నవంబర్ 1వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిర్వహించే సమగ్ర కుటుంబ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకయ్య గౌడ్, తహసీల్దార్, మండల ప్రత్యేక అధికారి సురేందర్ అన్నారు. బుధవారం శంకర్‌పల్లి మండల పరిషత్ కార్యాలయంలో సమగ్ర కుటుంబ సర్వే శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. సమగ్ర కుటుంబ సర్వేలో సిబ్బంది తప్పకుండా పల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే ప్రభుత్వ విధానాల రూపకల్పనలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, సూపరింటెండెంట్, ఏపీఎం, అంగన్‌వాడీలు, ఆశ వర్కర్లు, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చేవెళ్ల, శుభ తెలంగాణ:** ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఐ శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. చేవెళ్ల మండల పరిధి చన్‌వెల్లి గ్రామానికి చెందిన అల్లూరి రాజు (35) బుధవారం ఉదయం 7:30 గంటల సమయంలో మలవిసర్జనకు అని బయటకు వెళ్లి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈనెల 26వ తేదీన అల్లూరి రాజు భార్య పురుగల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్నది. దీంతో రాజు జైలుకు వెళ్తానన్న భయంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తల్లి అల్లూరి అంజమ్మ ఫిర్యాదులో పేర్కొన్నది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## రాజ్ పాకాల కు మద్దతుగా మోకిలా పోలీస్ స్టేషన్కు తరలివచ్చిన మండల బి ఆర్ ఎస్ నాయకులు.




**చేవెళ్ల, శుభ తెలంగాణ:** రంగారెడ్డి జిల్లా, శంకర్ పల్లి మండల పరిధిలోని జనవాడ ఫామ్ హౌస్ లో జరిగిన సంఘటన లో ఫామ్ హౌస్ యజమాని రాజ్ పాకాల మోకిలా పోలీస్ స్టేషన్ బుధవారం వచ్చిన సందర్భంగా శంకర్ పల్లి మండల, మున్సిపల్ బి ఆర్ ఎస్ నాయకులు ఆయనకు మద్దతుగా తరలివచ్చారు. ఈ సందర్భంగా శంకర్ పల్లి మండల టిఆర్ఎస్ గండిచేర్ల గోవర్ధన్ రెడ్డి, శంకర్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కురుమ వెంకటేష్ లు మాట్లాడుతూ కక్షపూరితంగా రాజ్ పాకాలపై కేసు నమోదు చేశారని మండిపడ్డారు. నిజం త్వరలోనే తెలుస్తుందని రాజు పాకాల కు న్యాయం జరుగుతుందని వారన్నారు. మద్దతు పలికిన వారిలో మహారాజ్ పేట్ మాజీ సర్పంచ్ దోసాడ నరసింహారెడ్డి, మహాలింగాపురం మాజీ ఎంపిటిసి యాదగిరి, మిర్జాగూడ గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు ఒగ్గ అంజయ్య తదితరులు ఉన్నారు.

## తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సమస్యల..




ఈరోజు వికారాబాద్ జిల్లా హోంగార్డ్స్ అధికారులు జిల్లా హోమ్ గార్డ్స్ ఇంచార్జ్ డేవిడ్ సార్ గారితో కలసి జిల్లా అదనపు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్. శ్రీ యు రవీందర్ రెడ్డి సార్ గారిని కలవడం జరిగింది.. తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ సమస్యలు మరియి జిల్లా హోమ్ గార్డ్స్ సమస్యలను జిల్లా అదనపు ఎస్పీ గారికి వివరించడం జరిగింది. ఇట్టి సమస్యలను జిల్లా ఎస్పీ శ్రీ కె. నారాయణ రెడ్డి సార్ గారితో కలసి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని జిల్లా అదనపు ఎస్పీ గారిని కోరడం జరిగింది. ఇట్టి వినతి పైన జిల్లా అదనపు ఎస్పీ గారు సానుకూలంగా స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తామని భరోసా కల్పించడం జరిగింది..

ఇట్టి కార్యక్రమానికి.. తెలంగాణ రాష్ట్ర హోంగార్డ్స్ ఆర్గనైజ్ సెక్రటరీ చాంద్ పాషా. వికారాబాద్ జిల్లా హోంగార్డు అధ్యక్షులు సుధాకర్. విశ్వనాథం రజోద్దీన్. జనార్దన్ రెడ్డి. నరసింహులు. రవి నాయక్ తదితరులు..

## తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడు



తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బీఆర్ నాయుడును ప్రభుత్వం ప్రకటించింది. 24 మంది సభ్యులతో పాలక మండలిని నియమించింది. కాగా బీఆర్ నాయుడు ఓ మీడియా ఛానల్ అధినేత. జ్యోతుల నెహ్రూ, ఎంఎస్ రాజు, నన్నూరి నర్సిరెడ్డి, జంగా కృష్ణమూర్తి, సుచిత్ర యెల్లా, మల్లెల రాజశేఖర్ గౌడ్, ఆనంద్ సాయి, వేముల ప్రశాంతి, పనబాక లక్ష్మి, జస్టిస్ హెచ్ఎల్ దత్, ఆర్ఎన్ దర్శన్, బొంగునూరు మహేందర్లను మెంబర్లుగా ప్రకటించింది.

# 9సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ను ప్రణాళికాబద్ధంగా నిర్వహించాలి





**కోరుట్ల, శుభ తెలంగాణ :** జిల్లాలో నిర్వహించనున్న సమగ్ర ఇంటింటి కుటుం బ సర్వేను అధికారులందరూ ప్రణాళికాబద్ధంగా నిర్వహిం చాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.బుధవారం జిల్లాలోని మల్లాపూర్ మండలం ప్రజా పరిషత్ కార్యాలయం లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే పై అంగన్వాడీ, ఆశ వర్కర్, పంచాయతీ సెక్రటరీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ, ప్రతి ఇంటికి వెళ్లి కుటుంబ యజమాని ఇంట్లో వారి వివరాలు పక్కాగా నమోదు చేయాలని,గ్రామాల్లో అధికారులు ఇచ్చిన మ్యాప్ ఆధారితంగా నాలుగు జోన్లుగా విభజించి, అధికారులు సమన్వయంతో సమగ్ర కుటుంబ సర్వే పక్కాగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్క ఆఫీసర్ 150 నుండి 200 వరకు ప్రతిరోజు ఇంటింటికి తిరు గుతూ వివరాలను సేకరించాలని సర్వే అయిన ప్రతి ఇంటికి ఖచ్చితంగా స్టిక్కర్ అతికించాలని తెలిపారు. నవంబర్ 1 తేదీ ఉదయం నుండి ప్రతి ఒక్కరు గ్రౌండ్ లెవెల్లో సర్వేని ప్రారంభించాలని ఆదేశించారు. సమగ్ర కుటుంబ దర ఖాస్తు పత్రంలో 56 ప్రశ్నలతో కూడిన పత్రం ఉంటుందని, కావున దీనికి ప్రభుత్వం ఆదేశాల మేరకు ఇచ్చిన బుక్లెట్ ఆధా రంగా కోడ్ పద్ధతిలో కుటుంబ నిర్ధారణ వివరాలు నమోదు చేయా ల్సిన అవసరం ఉంటుందని తెలిపారు. సీరియల్ నెంబర్ ఆధారితంగా గ్రామంలోని వార్డును, ఏరియాను ఎంపిక చేసుకొని నమోదు ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. ఎన్యుమ రేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారంలోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే నివేదికను జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజే యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి రఘువరన్, తహసిల్దార్, ఎంపీడీవో, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# కేసీఆర్ దగ్గరకే కాళేశ్వరం అధికారులు



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** తెలంగాణలో న్యాయవిచారణలు కీలక దశకు చేరుకుటున్నాయి. కాళేశ్వరం న్యాయ విచారణ కమిషన్‌కు కీలకమైన ఆధారాలు లభించాయని అన్ని వేళ్లు కేసీఆర్ వైపే చూపిస్తున్నాయన్న ప్రచారం ఊపందుకుంటోంది. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహించిన నల్లా వెంకటేశ్వర్లు ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ముఖ్యమైన ఫైళ్లను న్యాయ విచారణ కమిషన్ ఛైర్మెన్ జస్టిస్ పీసీ ఘోష్‌కు అందజేశారు. గతంలోనూ ఆయనను కమిషన్ పిలిచి ప్రశ్నించింది. ఇప్పుడు ఆయన ఒక్కటి కూడా దాచుకోకుండా పూర్తి వివరాలు ఇచ్చినట్లుగా చెప్పుకుంటున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ప్రతి నిర్ణయం కేసీఆర్‌దేనని ఇప్పటి వరకూ విచారణకు హాజరైన అధికారులు చెబుతూ వచ్చారు. నిర్ణయాలు, అధికారిక వ్యవహారాలు, ప్లానింగ్, డిజైనింగ్, ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి అన్ని వివరాలనూ విచారణ కమిషన్ సేకరించింది. డీపీఆర్ అంశాలు కూడా కమిషన్‌కు చేరాయని భావిస్తున్నారు. డీపీఆర్‌ను అప్పటి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు ఆమోదించారని అధికారులు స్పష్టం చేశారు. కాళేశ్వరం డిజైన్లనూ ఫైనల్ చేయాలని కేసీఆర్ ఆదేశించారని ఇందుకు సంబంధించి పలు సమావేశాలు, మినిట్స్‌కు సంబంధించిన ఫైళ్లు, మూడు బ్యారేజీల వివరాలను కమిషన్‌కు చేరినట్లుగా ప్రచారం జరుగుతోంది. విచారణ కమిషన్‌కు చేరిన ఫైళ్లలో ఉన్నతాధికారులు, కాళేశ్వరం బాధ్యతలు చూసిన సీఈలు, ఎస్ఈలు, ఈఈలు, ఏఈలు తీసుకున్న నిర్ణయాలు ఉన్నాయి. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వైఫల్యానికి రకరకాల కారణాలు ఉన్నాయనీ, అందులో బ్లాకులు కుంగడానికి, సీపేజీలు రావడానికి పిల్లర్ల కింద ఇసుక కదిలిపోవడమే కారణమని ఇప్పటికే నివేదికలు ఇచ్చారు. పీసీ ఘోష్ కమిషన్ అధికారుల స్థాయిలో క్రాస్ ఎగ్జామినేషన్ కూడా చేస్తున్నారు. దీంతో అధికారులు ఒక్కటి కూడా దాచడానికి అవకాశం లేకుండా పోతోంది. ఆ ప్రాజెక్టు వ్యవహారంలో జరిగింది మొత్తం విచారణ కమిషన్‌కు వెల్లడించారని చెబుతున్నారు. అధికారుల స్థాయిలో విచారణ దాదాపుగా పూర్తి కావడంతో తదుపరి విచారణకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులను పిలిచే అవకాశం ఉందని జలసౌధలో ప్రచారం జరుగుతోంది. అధికారుల వాంగ్మూలాలు అన్ని మాజీ సీఎం కేసీఆర్, మాజీ సాగునీటి శాఖ మంత్రి టి.హరీశ్‌రావును బుక్ చేసేలా ఉన్నాయి. ప్రాజెక్టు వైఫల్యానికి కారకులను తేల్చే క్రమంలో ఎవరినైనా పిలుస్తామనీ, విచారణకు రాకపోతే అప్పటి పరిస్థితులకు అనుగుణంగా చర్యలు తీసుకుం టామని గతంలో జస్టిస్ ఘోష్ చెబుతున్నారు. ఎన్డీఎస్ఏ, పోలీస్ విజిలెన్స్ నివేదికల ఆధారంగా కమిషన్ విచారణ చేస్తారు. రాజకీయ నేతలకు నోటీసులు ఇస్తే ఈ కేసు సంచలనం అవుతుంది.

## సాగర్ క్రస్ట్ గేట్ల మూసివేత

**నల్గొండ :** నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రస్ట్ గేట్లను అధికా రులు మూసివేసారు. శ్రీశైలం జలాశయం నుంచి ఇన్ ఫ్లో తగ్గింది. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో: 50,149 క్యూసెక్కు లు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు. ప్రస్తుత నీటిమట్టం 589.90 అడుగులు. పూర్తి స్థాయి నీటి నిల్వ : 312.0450 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ : 311.7462 టీఎంసీలు. విద్యుత్ ఉత్పత్తి కోసం 29,791 క్యూసెక్కుల నీటి విడుదల చేసారు.

## ఖమ్మంలో భారీ వర్షం

**ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉరుములతో కూడిన భారీ వర్షం ఏకధాటిగా కురిసింది. దాంతో జనజీవనం అస్తవ్యస్తం అయింది. ఖమ్మంలోని వ్యవసాయ మార్కెట్లో రైతుల తీసుకువచ్చిన పత్తి మొత్తం వర్షానికి తడిసి ముద్దయింది. రైతులు ఆందోళనలో వున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**మెదక్ :** అల్లాదుర్గం వద్ద జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. ఓవర్ స్పీడ్ తో లారీని వెనుక నుంచి బైకు ఢీ కొట్టింది. ఘటలో మహిళ స్పాట్ డెడ్ కాగా .మరో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి.

## బీసీ కమిషన్ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం

**సంగారెడ్డి, శుభ తెలంగాణ :** జిల్లాలో బుధవారం జరిగిన బీసీ కమిషన్ పర్యటనలో ప్రోటోకాల్ వివాదం చెలరేగింది. బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ కి స్వాగతం పలికే సమయంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి హాజరుకాలేదు. బీసీ కమిషన్ సభ్యులకు స్వాగతం అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్, ఆర్డీవో రవీందర్ రెడ్డి పలికారు. జిల్లా కలెక్టర్ తీరుపై బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. బీసీ కమిషన్ ఛైర్మన్ వస్తే ఆహ్వానించడానికి రాదా అంటూ ఫైర్ అయ్యారు. తరువాత సమావేశంలో కలెక్టర్ క్రాంతి వచ్చారు. బీసీ కమిషన్ ఛైర్మన్ కి జ్ఞాపిక ఇవ్వగా అయన తిరస్కరించారు.

# జైలుకు సికింద్రబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతి

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** మరో అవినీతి తిమింగలాన్ని అధికారులు అరెస్ట్ చేశారు. బతికున్న వ్యక్తిని మృతి చెందినట్లు నకిలీ పత్రాలు సృష్టించి, కాసులకు కక్కుర్తిపడి ఏకంగా రూ.కోటి విలువైన స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన కేసులో ఓ సబ్ రిజిస్ట్రార్‌పై కేసు నమోదైంది. దీంతో పోలీసులు సదరు అవినీతి అధికారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ ఘటన సికింద్రాబాద్ పరిధిలో చోటు చేసుకుంది. వివరాల్లోకెళ్తే.. సికింద్రాబాద్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్‌గా ఉన్న జ్యోతి అనే అధికారి గతంలో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసింది. అయితే సబ్ రిజిస్ట్రార్‌గా ఉన్న సమయంలో ఓ స్థలాన్ని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. దీంతో పోలీసులు ఆమెను అరెస్టు చేశారు. హైదరాబాద్ నగరంలోని ఉప్పుగూడ హనుమాన్‌నగర్‌కు చెందిన లెండ్యాల సురేశ్ అనే వ్యక్తికి.. జీడిమెట్ల ఠాణా పరిధిలోని సుభాష్‌నగర్-వెంకటాద్రినగర్ సర్వే నంబరు 33/8, 33/11లలో రెండు వందల గజాల ఖాళీ స్థలం ఉంది. దీని ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ. కోటి వరకు ఉంటుందని అంచనా. ఈ స్థలాన్ని స్థానిక నేత పద్మజారెడ్డి అలియాస్ కుత్బుల్లాపూర్ పద్మక్క కబ్జా చేసింది. అప్పట్లో కుత్బుల్లాపూర్ సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన జ్యోతి.. ఈ ల్యాండ్ రిజిస్ట్రేషన్ కోసం పద్మజా రెడ్డికి సహకరించింది. సురేశ్ 1992లో మృతి చెందాడని, మరో యువకుడిని తీసుకువచ్చి, అతడే వారసుడంటూ నకిలీ ధ్రువపత్రాలను జ్యోతి సృష్టించింది. ఈ మేరకు నకిలీ మరణ ధ్రువీకరణపత్రం, నకిలీ పాన్‌కార్డు, ఆధార్‌కార్డులు సృష్టించారు. వాటి సాయంతో పద్మజారెడ్డి సోదరి నాగిరెడ్డి కోమలకుమారి పేరిట గతేడాది ఫిబ్రవరిలో స్థలాన్ని రిజిస్ట్రేషన్ పూర్తి చేశారు.ఇటీవల ఆ స్థలం చుట్టూ గోడ నిర్మించడంతో అనుమానం వచ్చిన సురేశ్ ఆరా తీయడంతో అసలు మోసం బయటపడింది. దీంతో ఆగస్టు 16న జీడిమెట్ల పోలీసులకు సురేశ్ ఫిర్యాదు చేశాడు. కేసు దర్యాప్తు చేపట్టిన ఇన్‌స్పెక్టర్ మల్లేశ్, ఎస్ఐ హరీశ్‌లు పద్మజారెడ్డి, ఆమెకు సహకరించిన మరో ఐదుగురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. విచారణలో అప్పటి సబ్ రిజిస్ట్రార్ జ్యోతి పాత్ర కూడా ఉన్నట్లు తేలింది. దీంతో మంగళవారం పోలీసులు సికింద్రాబాద్ సబ్ రిజిస్ట్రార్ జ్యోతిని అరెస్టు చేసి మేడ్చల్ జిల్లా కోర్టులో హాజరుపరిచారు. విచారణ నిమిత్తం కోర్టు 14 రోజుల రిమాండ్ విధించింది.

# దర్శన్‌కు మధ్యంతర బెయిల్



**బెంగళూరు, శుభ తెలంగాణ :** ఋకాస్వామి హత్యకేసులో ఐదు నెలలుగా జైలు జీవితం గడుపుతున్న కన్నడ నటుడు దర్శన్. ఎట్టకేలకు అతనికి బెయిల్ మంజూరు అయ్యింది. దర్శన్‌కు కర్ణాటక హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. దర్శన్ ఆరోగ్య సమస్యను పరిగణనలోకి తీసుకుని ఆరు వారాల పాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో పాటు మధ్యంతర బెయిల్‌కు తగిన షరతులను న్యాయస్థానం విధించింది.అంతకుముందు కింది కోర్టులో దర్శన్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ తిరస్కరించింది కోర్టు. అనంతరం దర్శన్ తరపు న్యాయవాది సీవీ నగేష్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దర్శన్ ఆరోగ్య సమస్య బెయిల్ మంజూరు చేయాలని హైకోర్టులో అభ్యర్థించారు. దర్శన్‌కి తీవ్రమైన వెన్నునొప్పి ఉంది.. అలాగే శస్త్రచికిత్స అవసరం. చికిత్స ఆలస్యమైతే పక్షవాతం వస్తుందేమోనని అనుమానం ఉందని డాక్టర్ ఇచ్చిన నివేదికను దర్శన్ తరఫు న్యాయవాది కోర్టుకు సమర్పించారు. దర్శన్ ఆరోగ్య సమస్యలపై నివేదిక ఇచ్చేందుకు మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రసన్నకుమార్ కోర్టు ముందు వాదించారు. అలాగే ఇప్పుడు సమర్పించిన డాక్టర్ రిపోర్టులో దర్శన్‌కు చేయాల్సిన సర్జరీ, కోలుకోవడానికి పట్టే సమయం సరిగ్గా లేదని వాదించారు. ఇరు పక్షాల వాదనలు విన్న జస్టిస్ విశ్వేశ్వర్ భట్ ఇప్పుడు 'విచారణలో ఉన్న ఖైదీకి వైద్యం చేయించుకునే హక్కు ఉందని' అని పేర్కొంటూ షరతులతో కూడిన మధ్యంతర బెయిల్ మంజూరు చేశారు. అయితే ఇది ఆరు వారాల మధ్యంతర బెయిల్.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

**నల్గొండ, శుభ తెలంగాణ :** ధాన్యం అమ్మిన రైతుల బ్యాంకు ఖాతాలలో రెండు రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ సమీపంలోని ఆర్జాల బావి, ఎస్ఎల్బీసీ బత్తాయి మార్కెట్ల వద్ద ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసి రైతులతో ముఖాముఖి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ధాన్యానికి ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని కోరారు. తేమశాతం ఎక్కువగా లేకుంటే వెంటనే కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా రైతులు ధాన్యం అమ్మిన డబ్బులు వారి ఖాతాలో రెండు రోజుల్లో జమ అయ్యేందుకు పట్టాదారు పాస్ పుస్తకం ,ఆధార్ కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ కాపీలు కొనుగోలు కేంద్రాల్లోనే అందజేస్తే రెండు రోజుల్లోనే వారి అకౌంట్లో నిధులు జమ చేస్తామని తెలిపారు. సన్నధాన్యానికి, దొడ్డు ధాన్యానికి వేరువేరుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని,అవసరమైతే ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ఇంకా ఎక్కువ లారీలను పంపించడం జరుగుతుందని, అలాగే గోదాములలో ధాన్యం అన్లోడ్ జాప్యం జరగకుండా తక్షణమే అన్లోడ్ చేసుకోవాలని ఆమె మిల్లర్లతో కోరారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు ధాన్యం కొనుగోలు వేగవంతంతో పాటు, ట్యాబ్ ఎంట్రీ వెంటనే పూర్తి చేయాలన్నారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ హరీష్, జిల్లా మార్కెటింగ్ అధికారి ఛాయాదేవి, జిల్లా సహకార శాఖ అధికారి పత్యా నాయక్ ,పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నం రాజు, తదితరులు ఉన్నారు.

## వేములవాడలో లేడీ అఘోరీ హల్ చల్

**వేములవాడ, :** వేములవాడ రాజరాజేశ్వరస్వామి వారినిని మహిళా అఘోరీ బుధవారం దర్శించుకున్నారు. హిందువులయితే రాజన్న ఆలయంలో ఉన్న దర్గాను కూల్చి వేయండి. చీపురుతో కొట్టించుకునే దరిద్ర్యం మనకెందుదని అన్నారు. చాలా ఏళ్ల నుంచి ఉంది కదా ఇప్పుడెందుకు అభ్యంతరం అని మీడియా ప్రశ్నిస్తే. కాశీలో కూడా ఉంది.. ఏమైందో చూశారుగా..తొలగించారు. శుక్రవారం ఏడుపాయల వనదుర్గమాతను దర్శించుకున్న అనంతరం అంకురార్పణ చేస్తానని అన్నారు. రేపు సికింద్రాబాద్ లో ఏం జరగబోతుందో చూస్తారు. సనాతన ధర్మం కోసం పోరాడుతున్నా నని అన్నారు.

## సాయి శ్రద్ధకు రేవంత్ అండ

**హైదరాబాద్, శుభ తెలంగాణ :** ఎంబీబీఎస్‌లో సీటు సాధించింది ఆ యువతి. కానీ, ఫీజు కట్టేందుకు ఆర్థిక స్థోమత లేదు. ఇబ్బందికర పరిస్థితి ఎదుర్కొంటోన్న ఆ గిరిజన బాలికకు రేవంత్ సర్కార్ ఆర్థిక సాయం అందించింది.కుమురం భీం జిల్లాకు చెందిన గిరిజన బాలిక సాయిశ్రద్ధ డాక్టర్ కావాలన్నది కోరిక. నీట్‌లో ఎస్టీ విభాగంలో 103 వ ర్యాంకు సాధించింది. మంచి ర్యాంకుతో సీటు సాధించినా ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతోంది.యువతికి డాక్టర్ కావాలనే కోరికైతే బలంగా ఉంది కానీ, ఆర్థిక స్థితి అంతంత మాత్రమే. ఈ విషయం చివరకు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి వచ్చింది. ఆ అమ్మాయి కల నెరవేర్చే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంది. ఆర్థిక సాయం అందజేసింది.సాయిశ్రద్ధ, ఆమె తల్లిదండ్రులు బుధవారం ముఖ్యమంత్రిని కలిశారు. వైద్య విద్యకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని అందించారు. వైద్య విద్య పూర్తి చేయాలన్న కల నెరవేరుతున్నందుకు ఈ సందర్భంగా సాయిశ్రద్ధ, కుటుంబ సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ విషయాన్ని సీఎం రేవంత్‌రెడ్డి ఎక్స్‌లో పోస్టు చేశారు. డాక్టర్ కావాలన్న ఆ అమ్మాయి కల నెరవేర్చే బాధ్యత ప్రజా ప్రభుత్వం తీసుకుందని రాసుకొచ్చారు.

## ఫామ్ హౌస్ సవాళ్లు



**హైదరాబాద్, శుభ తెలంగాణ :** జన్వాడ ఫామ్ హౌస్ పార్టీ వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. దీనిపై అధికార కాంగ్రెస్-విపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరింది. ఈ విషయంలో బీఆర్ఎస్ నేతలు విసిరిన సవాల్‌ను స్వీకరించారు కాంగ్రెస్ నేతలు బల్మూరి వెంకట్, ఎంపీ అనిల్‌కుమార్. బీఆర్ఎస్ నేతలు మాత్రం ఎందుకు సైలెంట్ అయ్యారనే చర్చ జోరుగా సాగుతోంది.బీఆర్ఎస్ ఎత్తులు బూమరాంగ్ అవుతున్నాయి. చేసిన సవాళ్లను ఆ పార్టీ నేతలు స్వీకరించలేకపోతున్నారు. వాటికి మసి పూసే ప్రయత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ నేత విసిరిన సవాల్ ప్రకారం.. బుధవారం ఉదయం డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్నారు కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్.హైదర్‌గూడ అపోలో ఆసుపత్రికి వెళ్లి డ్రగ్స్ టెస్ట్ చేయించుకున్నారు కాంగ్రెస్ నేతలిద్దరు. అనంతరం నోరు విప్పారు బల్మూరి వెంకట్. రాజకీయాల్లో బాధ్యతమైన పదవుల్లో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇప్పటి వరకు డ్రగ్స్ టెస్ట్ చేయించుకోలేదన్నారు. బీఆర్ఎస్ నేత చెప్పినట్టుగానే గతరాత్రి ఏఐజీ ఆసుపత్రికి వెళ్లామన్నారు. బీఆర్ఎస్ నేతలెవ్వరూ రాలేదన్నారు. నాలుగు రోజుల వ్యవధిలో డ్రగ్స్ తీసుకున్నారేమో, అందుకే టెస్టుకు రావడానికి భయపడ్డారని చెప్పారు. ఆరోపణలపై తాము నిరూపించుకున్నామని, ఈ విషయంలో కేటీఆర్‌కు ఆ బాధ్యత లేదన్నారు.డ్రగ్స్ నివారించాలని రేవంత్ సర్కార్ భావిస్తోందని, బీఆర్ఎస్ నేతలు డ్రగ్స్ కల్చర్‌ని ప్రొత్సహిస్తున్నారని ఆరోపించారు. దీన్ని తాము ఖండిస్తున్నామన్నారు ఎమ్మెల్సీ వెంకట్. మరోవైపు బల్మూరి వెంకట్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి రియాక్ట్ అయ్యారు.ఎవరికీ చెప్పకుండా ఆసుపత్రికి వచ్చి.. తాము రాలేదని నిందలు వేయడం సరి కాదన్నారు. మీడియాకు చెప్పి మాకు సమాచారం ఇస్తే పార్టీ ఎమ్మెల్యేలంతా ఏఐజీ ఆసుపత్రి ముందు ఉండేవాళ్లమన్నారు. మీడియా ముఖంగా సవాల్ చేసి, దొంగ చాటుగా ఆసుపత్రికి ఎందుకొచ్చావని ప్రశ్నించారాయన.డేట్, టైం, ప్లేస్ ఎక్కడైనా మేం సిద్ధమేనన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలంతా అక్కడికి వస్తామన్నారు. డ్రగ్స్ టెస్ట్ వ్యవహారంలో బీఆర్ఎస్ నేతలు మరోసారి అడ్డంగా బుక్కయ్యారు.

## 75తన చట్టాలు వాటి అమలుపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి



**మెదక్:** జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులకు నూతన చట్టాలు వాటి అమలు పై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. నూతన చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. భారతీయ న్యాయ సంహిత బి.ఎన్.ఎస్, భార తీయ నాగరిక్ సురక్ష సంహిత బి ఎన్ ఎస్ ఎస్, భారతీయ సాక్ష్యా అధినియం-2023 పై జిల్లాలలోని పోలీస్ అధికారులు, సిబ్బందికి ఇది వరకే శిక్షణ ఇచ్చామని జూలై ఒకటో తేదీ నుంచి దేశవ్యాప్తంగా భారతీయ న్యాయ సంహిత భారతీయ నాగరిక్ సురక్ష సంహిత భారతీయ సాక్ష్యా అధినియం-2023 చట్టాలు అమలులోకి వచ్చాయని అన్నా రు. ప్రతీ పోలీస్ అధికారి, సిబ్బందికి కొత్త చట్టాలపై అవగాహన ఉండాలనే ఉద్దేశంతో శిక్షణా తరగతులు నిర్వహించామని తెలిపారు. కొత్త చట్టాలు అమలు జరిగిన వెంటనే ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అన్ని సెక్షన్లపై పూర్తి అవగాహన అవసరమన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధి విధానాలు, విచారణ పద్ధతుల్లో, శిక్షలలో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ కొత్త చట్టాలు వీలుగా ఉంటాయన్నారు. అధికారులు, సిబ్బంది కొత్త చట్టాలను నేర్చుకొని అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ. అడ్మిన్ ఎస్. మహేందర్ ,తూప్రాన్ డిఎస్పీ వెంకట రెడ్డి, మెదక్ డిఎస్పీ. ప్రసన్న కుమార్,ఎస్బీ సిఐ సందీప్ రెడ్డి, డీసీఆర్బీ సిఐ మధుసూదన్ గౌడ్, జిల్లా సిఐ లు జిల్లా ఎస్సై లు, ఐటీ కోర్ సిబ్బంది అనిల్ పాల్గొన్నారు.

# జుట్టుకు రంగు వేసుకున్న తర్వాత ఈ తప్పులు చేస్తే వేసుకొని కూడా వేస్ట్?

సరైన లైఫ్ స్టైల్ లేకపోవడం వల్ల చిన్న వయసులోనే చాలా మంది జుట్టు సమస్యలతో బాధ పడుతున్నారు. ముఖ్యంగా తెల్ల జుట్టు సమస్యతో మరింత సమస్య ఎక్కువ కనిపిస్తుంది.అయితే తెల్ల జుట్టు వృద్ధాప్యానికి సంకేతం. మరి చిన్న వయసులోనే ఈ సమస్యకు రావడం చాలా బాధాకరం కదా. చాలా మంది ఎగతాళి చేస్తారేమోనన్న భయం, ఆందోళన కూడా ఉంటుంది. దీంతో.. తెల్ల జుట్టును నల్లగా మార్చడానికి వివిధ రకాల డైలు, ఖరీదైన ప్రొడక్ట్స్, షాంపూలు వాడటం చాలా మందికి అలవాటుగా మారింది.అయితే, చాలా మంది తాత్కాలిక ఉపశమనం కోసం జుట్టుకు కలర్స్ వాడుతున్నారు. మార్కెట్లో దొరికే వాటితో జుట్టుకు రంగు వేసుకుంటున్నారు. కొందరు తెల్ల జుట్టు కనబడవద్దని, మరికొందరు ఫ్యాషన్ కోసం రంగు వేసుకుంటున్నారు. కొందరు ఇంట్లోనే కలర్ వేసుకుంటారు. మరికొందరు సెలూన్లలో జుట్టుకు హెయిర్ కలర్ చేయించుకుంటున్నారు. అయితే, చాలా సార్లు ఈ రంగులు కొద్ది రోజుల్లోనే ఫేడ్ అవుతున్నాయి. కానీ ఈ జుట్టుకు రంగు వేసుకునే విషయంలో చేసే పొరపాట్ల వల్ల జుట్టు సమస్యలు పెరుగుతున్నాయి. మరి ఆ సమస్యలు ఏంటంటే? జుట్టు కలర్ చేసుకున్న తర్వాత చాలా మంది జుట్టుకు సరైన కేర్ తీసుకోరు. జుట్టుకు రంగు వేసిన తర్వాత ప్రత్యేకమైన షాంపూ అవసరం. దీనిని కలర్-ప్రొటెక్టింగ్ షాంపూ అంటారు. ఈ షాంపూలు జుట్టు రంగు త్వరగా పోకుండా నివారిస్తాయి. హెయిర్ కలరింగ్ తర్వాత.. రంగు ఎక్కువ కాలం నిలవాలంటే.. సాధారణ షాంపూకి బదులుగా కలర్ ప్రొటెక్టింగ్ షాంపూని వాడాలని నిపుణులు చెబుతున్నారు.జుట్టుకు రంగు వేసుకున్న తర్వాత వేడి నీటిస్నానం చేయడం కామన్. కానీ ఇలా అసలు చేయవద్దు. ఎందుకంటే ఈ వేడి నీరు మీ కలర్‌ని త్వరగా మసకబారేలా చేస్తుంది. జుట్టు వాష్ చేసుకోవడానికి చల్లని నీరు లేదా గోరు వెచ్చని నీరును ఉపయోగించాలి. చాలా మంది జుట్టు రంగు కోసం మార్కెట్లో దొరికే ప్రొడక్ట్స్ వాడుతుంటారు. అయితే, ఆ ప్రొడక్ట్స్ మీద జుట్టుకు రంగు ఎలా వేసుకోవాలి.. ఏ రూల్స్ ఫాలో అవ్వాలో ఉంటుంది. కానీ, ఈ రూల్స్ చాలా మంది ఫాలో అవ్వరు. ఎలా పడితే అలా రంగు వేసుకుంటారు. దీంతో.. జుట్టు రంగు త్వరగా మసకబారిపోతుంది. రంగు వేసుకున్న వెంటనే కొందరు స్ట్రెయిట్‌నర్‌లు లేదా కర్లర్‌ల వంటి హీటింగ్ సాధనాలను వాడుతుంటారు. వీటి వల్ల జుట్టుకు హాని కలగుతుంది. అంతేకాదు రంగు కూడా త్వరగా పోతుంది. అందుకే హెయిర్ కలరింగ్ తర్వాత వీటికి దూరంగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు. కేశాలు శుభ్రంగా లేకపోతే రంగు సరిగా అంటుకోదని గుర్తించుకోవాలి. సో కలర్ వేసుకునే ముందే తలస్నానం కచ్చితంగా చేయాలి.



అంతేకాకుండా కొత్త ప్రొడక్ట్ వాడేటప్పుడు నిపుణుల సలహా తీసుకోవడం ఉత్తమం.

అంతేకాకుండా ఎండలో ఎక్కువ సేపు ఉండే హెయిర్ డై త్వరగా మాసిపోతుంది. సో సూర్యకిరణాల నుంచి కాపాడుకోవాలంటే క్యాప్, ఖర్చీఫ్, స్కార్ఫ్ వంటివి ఉపయోగించాలి.

# ఫ్రూట్ జ్యూస్‌లు తాగుతున్నారా..?




సోడాలు, వివిధ రకాల కూల్ డ్రింక్స్ ఎక్కువగా తాగడం వల్ల గుండె సమస్యలు, స్ట్రోక్స్ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అయితే.. ఇవే కాకుండా, పండ్ల రసాల వల్ల కూడా స్ట్రోక్ వచ్చే ప్రమాదం ఉన్నట్లు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. యూనివర్సిటీ ఆఫ్ గాల్వే, మెక్‌మాస్టర్ యూనివర్సిటీ, కెనడా నిపుణులు, అంతర్జాతీయ స్ట్రోక్ నిపుణుల బృందం చేసిన తాజా పరిశోధనలో ఇది వెల్లడైంది. రోజుకు రెండు లేదా మూడుసార్లు పండ్ల రసాలను తాగితే, ఈ ప్రమాదం రెట్టింపు అవుతుందని పేర్కొంది. శాస్త్రవేత్తలు తెలిపిన వివరాల ప్రకారం.. జ్యూస్‌లు "పోషక విలువలు లేని చక్కెర సిరప్‌లు" అని అన్నారు. ఇది స్ట్రోక్ వచ్చే అవకాశాలను 37 శాతం పెంచుతుందని.. పురుషుల కంటే స్త్రీలలో ఎక్కువగా వచ్చే ప్రమాదం ఉందని అంటున్నారు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. జ్యూస్‌లు తాగడం వల్ల కలిగే ప్రధాన ఆరోగ్య ప్రయోజనం ఫైబర్ లేకపోవడం. ఇది జీర్ణక్రియను నియంత్రించడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా.. మీ ప్రేగు ఆరోగ్యాన్ని జాగ్రత్తగా ఉంచుతుంది. పండ్ల రసం తక్షణమే చక్కెరను విడుదల చేస్తుంది. ఇది రక్తంలో చక్కెర, ఇన్సులిన్ స్థాయిలలో వేగంగా వచ్చే సమస్యలను ప్రేరేపిస్తుంది.. వాపును ప్రోత్సహిస్తుంది. అధిక మొత్తంలో చక్కెర మీ నాడీ వ్యవస్థను ఎక్కువగా దెబ్బతీస్తుంది. రక్త నాళాలలో ఒత్తిడికి దారితీస్తుంది.. చివరికి స్ట్రోక్ వంటి ప్రాణాంతక సమస్యలను కలిగిస్తుంది. " అన్ని పండ్ల రసాలు ఒకేలా ఉండవు.. చేతితో పిండి చేసిన పండ్ల రసాలతో చాలా ప్రయోజనాలు ఉన్నాయి. చాలా ఎక్కువ చక్కెర, నాణ్యత లేని పండ్లతో చేసిన పండ్ల రసాలు హానికరం. ఇది.. స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని పెంచుతుంది."అని ప్రధాన పరిశోధకుడు ప్రొఫెసర్ ఆండ్రూ స్మిత్ అన్నారు. అయితే.. స్ట్రోక్ సమస్యను తగ్గించడానికి వైద్యులు ఎక్కువ నీరు త్రాగమని సలహా ఇస్తారు. ప్రతిరోజూ కనీసం ఏడు నుండి ఎనిమిది గ్లాసులు తాగమని చెబుతారు. ఇది మీ శరీరానికి హైడ్రేట్ చేయడానికి సహాయపడుతుంది.

# ఇందులో ఇన్ని మంచి గుణాలు ఉన్నాయా?



చెడు కొలెస్ట్రాల్ ను అడ్డుకుంటాయి రాగులు. గుండె సంబంధి సమస్యలతో ఇబ్బంది పడుతున్నవారికి చాలా మేలు చేస్తాయి కూడా. వీటిలో గ్లైసెమిక్ ఇండెక్స్ స్థాయిలు తక్కువ ఉంటాయి. సో ఇవి షుగర్ లెవల్స్ ను కంట్రోల్ లో ఉంచుతాయి. కాబట్టి మధుమేహులకు ఇవి వరం అని చెప్పవచ్చు. రక్తహీనతతో బాధపడేవారికి సరైన ఆహారం రాగులు. చర్మం ముడతలు పడకుండా చూసుకుంటాయి. ముఖానికి కాంతి వంతంగా ఉంచుతాయి. జీర్ణ ఆరోగ్యానికి ఇవి ఎంతో మేలు చేయడంలో సహాయం చేస్తాయి. అలాగే.. రాగులు క్రమం తప్పకుండా తినడం వల్ల కావలసినంత క్యాల్షియం లభిస్తుంది. ఎముకలు దృఢంగా ఉంటాయి.రాగులతో తయారు చేసిన రొట్టెలు ఎముకల సాంద్రతను పెంచుతాయి. సో ఎముకలు బలంగా మారతాయి. రాగి జావను తాగితే శరీరానికి శక్తి వస్తుంది అంటున్నారు నిపుణులు. అలాగే రాగుల్లో ఉండే పోషకాలు, ప్రోటీన్లు ఉంటాయి. ఇక విటమిన్ ఎ, బి, సిలతో పాటు, మినరల్స్ కూడా లభిస్తాయి. దీంతో జీర్ణశక్తి పెరుగి జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. రాగుల్లో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. అందువల్ల, వయస్సును తక్కువగా కనిపించేలా చేస్తుంది. రాగులను క్రమంతప్పకుండా వినియోగించాలి. ఇలా చేస్తే పోషకాహార లోపం, ప్రమాదకరమైన వ్యాధులకు దూరంగా ఉండవచ్చు. రాగుల్లో ఉండే ప్రోటీన్లు నిత్యం వ్యాయామం చేసే వారికి చక్కగా ఉపయోగపడతాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వారిలో కండరాల నిర్మాణం మెరుగు అయ్యేలా చేస్తాయట. వృద్ధాప్యంలో వున్న వారు రాగులతో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీరానికి బలం, శక్తి అందుతుంది. రాగుల్లో పాలిఫినోల్స్ వంటి యాంటీయాక్సిడెంట్లు పుష్కలంగా లభిస్తాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను శుభ్రపరచడానికి సహాయం చేస్తాయి. తద్వారా వృద్ధాప్య ప్రక్రియ తగ్గుతుంది. తద్వారా నిత్య యవ్వనంగా ఉండవచ్చు. అంతేకాదు ఇందులో అమినోయాసిడ్స్ వీటిన ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఉంటుంది. సో ఇవి ఆకలిని తగ్గిస్తాయి. ఆకలి ఉండదు కాబట్టి అనవసరమైన ఆహారం తీసుకోరు. తద్వార బరువును నియంత్రణలో ఉంటుంది. రాగిపిండితో తయారు చేసే ఆహారాలు తీసుకోవడం వల్ల జీర్ణక్రియను నిదానం అవుతుంది. అందుకే అదనపు క్యాలరీలను గ్రహించకుండా దూరంగా ఉంచవచ్చు. ఇక ఈ రాగులు బలవర్ధకమయిన ధాన్యం. దానిలోని కాల్షియం పిల్లల సక్రమ ఎదుగుదలకు తోడ్పడుతుంది అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వయస్సు పెరిగే వారికి రాగుల్లోని కాల్షియం బాగా సహాయపడుతుంది. ఇంకా మహిళలు ఎముకల పటుత్వానికి రాగి మాల్ట్ మంచి ఆహారం.

# రాత్రిపూట ఈ నీరు తాగితే.. ఉదయానికి మలబద్ధకం మటాష్!



పురాతన కాలం నుంచి ఇంగువను వాడుతున్నారు. ఇంగువ అనేది ఒక మసాలా. దీనిని ఎక్కువగా వంటల్లో ఉపయోగిస్తుంటారు. దీనివల్ల ఆరోగ్యానికి చాలా ప్రయోజనాలు ఉన్నాయని వైద్య నిపుణులు అంటున్నారు.ఏవైనా మసాలా వంటలు, అప్పడాలు, సాంబార్ వంటివి వండేటప్పుడు ఇంగువ లేకపోతే అసలు వంట రుచి ఉండదు. చిటికెడు అయిన ఇంగువ వేస్తే ఆ వంట రుచే మారిపోతుంది. ఇంగువలో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి శరీర ఆరోగ్యానికి మేలు చేస్తాయి. ఈ రోజుల్లో చాలా మంది మలబద్ధకంతో ఇబ్బంది పడుతున్నారు. మారుతున్న జీవనశైలి, పోషకాలు ఉండే ఆహారం తీసుకోకపోవడం, వాటర్ తక్కువగా తాగడం వల్ల చాలా మంది మలబద్ధకం సమస్యతో బాధపడుతున్నారు. ఇలాంటి వారికి ఇంగువ బాగా ఉపయోగపడుతుంది. ఇంగువలోని పోషకాలు అనారోగ్య సమస్యల బారి నుంచి కాపాడుతుంది. రోజూ ఇంగువ నీరు తాగడం వల్ల మలబద్ధకంతో పాటు ఇతర దీర్ఘకాలిక వ్యాధుల నుంచి కూడా విముక్తి పొందవచ్చు. మరి ఇంగువ వాటర్‌తో ఏ వ్యాధుల నుంచి విముక్తి చెందవచ్చో తెలుసుకోవాలంటే స్టోరీ మొత్తం చదివేయండి. మలబద్ధకం సమస్యలు.. కొందరు మలబద్ధకం సమస్యలతో ఇబ్బంది పడుతుంటారు. మల విసర్జన సమయంలో తీవ్రమైన నొప్పి, రక్తస్రావం వంటివి జరుగుతాయి. దీనివల్ల దీర్ఘకాలికంగా ఇబ్బంది పడుతున్నట్లయితే.. ఇంగువ నీరు బాగా ఉపయోగపడుతుంది. రాత్రిపూట నిద్రపోయే ముందు ఇంగువ నీరు తాగితే ఉదయం మల విసర్జన ఫ్రీగా అవుతుంది. దీర్ఘకాలికంగా దీని నుంచి బాధ పడుతున్నట్లయితే రోజూ ఇంగువ నీరు తాగడం ఆరోగ్యానికి మంచిది. ఈజీగా మలబద్ధకం సమస్య నుంచి విముక్తి చెందుతారు. తలనొప్పి నుంచి ఉపశమనం..ఇంగువ నీటిని తాగడం వల్ల తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. ఇంగువ నీటిలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు తలనొప్పి నుంచి విముక్తి కలిగిస్తాయి. తీవ్రంగా తలనొప్పితో బాధ పడుతున్నట్లయితే ఈ ఇంగువ వాటర్ ఒకసారి ట్రై చేసి చూడండి.

# చిన్న పిల్లలతో ప్రయాణాలు చేస్తున్నారా!

ప్రయాణాలు చేయడమంటే చాలా మందికి ఇష్టం. కానీ పిల్లలతో చేయడమంటే చాలా కష్టం. ఇంట్లోనే వారిని ఆపలేం. కనీసం చెప్పిన మాట వినరు. అలాంటిది ప్రయాణాల్లో అంటే కష్టమే. ఏదో తక్కువ దూరం ప్రయాణాలు చేస్తే పర్లేదు. కొంతవరకు మ్యానేజ్ చేయవచ్చు. అదే దూర ప్రయాణాలు అంటే ఇంకా చెప్పక్కర్లేదు. సాధారణంగానే ప్రయాణాలు చేసేటప్పుడు చాలా జాగ్రత్త వహించాలి. అందులో పిల్లలతో ప్రయాణాలు చేస్తున్నారంటే తప్పకుండా జాగ్రత్తలు చూసుకోవాలి. ఎందుకంటే పెద్దవాళ్లు సర్దుకుని ఉన్నట్లు చిన్న పిల్లలు ఉండరు. ప్రయాణాల్లో చిరాకు పడుతూ ఏడుస్తారు. ఎందుకంటే ఒకే దగ్గర అలా ఉండిపోవడం వల్ల పిల్లలకు నచ్చదు. సరదాగా అందరితో ఆడుకుంటేనే పిల్లలు ఇష్టం. పిల్లలతో ప్రయాణాలకు బయలు దేరుతుంటే మాత్రం తల్లులకు పెద్ద టాస్క్ అని చెప్పవచ్చు. ఎందుకంటే వారికి కావాల్సిన అన్ని వస్తువులను ప్యాక్ చేయాలి. లేకపోతే ప్రయాణాల్లో పిల్లలు బాగా ఇబ్బంది పడతారు. మరి పిల్లలతో దూర ప్రయాణాలు చేస్తుంటే తల్లులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏంటో మరి చూద్దాం.

ఆహారం: పిల్లలకు ఆహారం అనేది తప్పనిసరి. పెద్దవాళ్లు ఏ ఫుడ్‌ని అయిన తినేస్తారు. కానీ పిల్లలు అలా కాదు. బయట దొరికే ఫుడ్ పెడితే వారి ఆరోగ్యం దెబ్బతింటుంది. కాబట్టి పిల్లలతో ప్రయాణాలు అంటే తప్పకుండా ఆహార విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలి. అందులోనూ పోషకాలు ఉండే ఆహారాన్ని పట్టుకోవాలి. పాలు, వేడి నీరు అన్నింటిని క్యారీ చేయాలి. ఎక్కువ రోజులకు సరిపడా క్యారీ చేయలేకపోతే వాటికి ఏదో విధంగా ఇంకో ఆప్షన్ ముందే చూసుకోవాలి. అలాగే ఫుడ్ తింటున్నట్లయితే వారు తినడానికి ఆరోగ్యంగా ఉండేవి ప్యాక్ చేసుకోవాలి. ఆడుకునే వస్తువులు: పిల్లలకు ఆడుకునే వస్తువులు, బొమ్మలు అంటే చాలా ఇష్టం. ప్రయాణాలకి ప్లాన్ చేస్తున్నప్పుడు తప్పకుండా వీటిని క్యారీ చేయాలి. ఎందుకంటే కేవలం ఒకే దగ్గర ఉంటే వారికి బోర్ కొడుతుంది. అదే బొమ్మలు ఉంటే వాటితో సరదాగా ఆడుకుంటారు. మీకు కూడా ఎలాంటి ఇబ్బంది పెట్టరు. మందులు: పిల్లలతో ప్రయాణం చేసేటప్పుడు కాకుండా ఎవరైనా కూడా ప్రయాణాల్లో తప్పకుండా మందులు పట్టుకోవాలి. ఎందుకంటే ప్రయాణాల్లో వాంతులు, విరేచనాలు వంటివి అవుతుంటాయి. ఆ సమయంలో డాక్టర్ సదుపాయం ఉండదు. కాబట్టి మందులు క్యారీ చేస్తే ఇలాంటి సమస్య వచ్చినప్పుడు తొందరగా విముక్తి చెందుతారు. డైపర్లు, డిస్పోజల్ బ్యాగ్‌లు:డైపర్లు అనేవి పిల్లలకు చాలా ముఖ్యమైనవి. వీటిని అసలు మర్చిపోకూడదు. ఎందుకంటే పిల్లలకు తెలియక ఎక్కడైనా మల విసర్జన, మూత్ర విసర్జన చేయవచ్చు. దీనివల్ల ఇతరులకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి వీటిని క్యారీ చేస్తే మీ వల్ల ఇతరులకు ఇబ్బంది కలగదు. వీటితో పాటు డిస్పోజల్ బ్యాగ్‌లు కూడా ప్రయాణాల్లో పట్టుకోవాలి. వీటిని పట్టుకోవడం వల్ల ఆ డైపర్లు, ఏవైనా తిన్న తర్వాత వేస్ట్ కానీ ఉంటే వీటిలో వేసి పడేయవచ్చు. ప్రయాణాలు చేస్తుంటే అసలు వీటిని మర్చిపోవద్దు.



Edited, Printed, Published & Owned by Sri N.Chandra Shekhar, Printed at Laxmi Printers, D.No: 1-1-149/A, Gandhi Nagar, Kapra Mandal, Ecil, Medchal District. Telangana. Corporate Office : RamaKrishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India. Website: www.subhatelangana.in Gmail : subhatelangana@gmail.com Cell : 7799911110